




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 102 | ది.25-6-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## గవర్నర్ కార్యదర్శిగా భాధ్యతలు స్వీకరించిన డా. హరి జవహర్‌లాల్

**విజయవాడ, జూన్ 24 (వార్తాప్రభ) :** గవర్నర్ కార్యదర్శిగా నియమితులైన ప్రభుత్వ కార్యదర్శి డా. ఎం. హరి జవహర్‌లాల్ సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాననీయ గవర్నర్ అబ్దుల్ నజీర్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ , అర్బన్ డెవలప్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ అయిన గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ స్థానం లో గవర్నర్ కార్యదర్శిగా డా. హరి జవహర్‌లాల్ నియమితులయ్యారు. రాజ్‌భవన్‌కు చేరుకున్న డా. హరి జవహర్‌లాల్‌కు గవర్నర్ సంయుక్త కార్యదర్శి పి.ఎస్. సూర్యప్రకాష్, ఉప కార్యదర్శి పి. నారాయణ స్వామి, గవర్నర్ ఎడిసిలు మేజర్ దీపక్ శర్మ, రామాంజనేయులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు డాక్టర్ హరి జవహర్‌లాల్‌కు ఆశీర్వచనం అందజేశారు. రాజ్‌భవన్ అధికారులు మరియు సిబ్బంది డాక్టర్ హరి జవహర్‌లాల్‌ను కలిసి అభినందనలు తెలిపారు.

## మెగా డీఎస్సీకి క్యాబినెట్ ఆమోదం

- సామాజిక పెన్షన్లు పెంపు
- ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు.
- అన్నా క్యాంటీన్లు పునరుద్ధరణ
- రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కోలుసు పార్థసారధి వెల్లడి



(ఇస్కా రాజేష్ బాబు)




**అమరావతి, జూన్ 24 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సోమవారం ఏపీ మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలపై చర్చించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం చేసిన ఐదు సంతకాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కోలుసు పార్థసారథి పేర్కొన్నారు. మంత్రి వర్గ సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, ఏప్రిల్ నుంచి పింఛను రూ.4వేలకు పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. కొత్తగా టెట్ నిర్వహణ, టెట్ లేకుండా డీఎస్సీ నిర్వహణ ప్రతిపాదనలపై చర్చించారనీ, డీఎస్సీ నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు క్యాబినెట్ ముందుంచారన్నారు.. జులై ఒకటి నుంచి ప్రక్రియను ప్రారంభించి డిసెంబర్ 10లోపు 16,347 పోస్టులను భర్తీ చేసేలా ప్రణాళికను రూపొందించామాన్నారు.. అనంతరం పింఛన్ల పెంపుపై మంత్రివర్గంలో చర్చించారన్నారు. దీని కింద ఇచ్చే మొత్తం రూ.3వేల నుంచి రూ.4లకు పెంచే నిర్ణయానికి ఆమోదం తెలిపారు. జులై 1 నుంచి పెంచిన పింఛన్లను ఇంటి వద్దే అందజేయాలని మంత్రి మండలి ఆమోదించినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గత మూడునెలలకు కలిపి వచ్చే నెలలో ఒక్కొక్కరికి రూ.7వేల పింఛను అందనుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది లబ్ధిదారులకు ఈ మొత్తాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి

- శ్రీశైల మల్లికార్జున, భ్రమరాంబిక అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఆశించాను
- శ్రీశైలం హైడల్ ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి సమీక్ష
- తెలంగాణలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవు
- శ్రీశైలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,జూన్ 24 (వార్తాప్రభ) :** ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్న వారి అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, శ్రీశైల మల్లికార్జున, భ్రమరాంబిక అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆశించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. సోమవారం ఆయన కుటుంబ సభ్యుల తో పాటు, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, రాజేష్, మెగా రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి శ్రీశైల మల్లికార్జున దర్శనం చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇరు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి, ఋతుపవనాలు బలంగా వీచాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆ దేవుని ప్రార్థించాను అని తెలిపారు. కరువు కాటకాలు అనేవి లేకుండా అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఋతుపవనాలు రాకముందే శ్రీశైలం హైడల్ ప్రాజెక్టును సమీక్షించి తద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి కావాల్సిన చర్యలు చేపట్టడమే తన పర్యటన ఉద్దేశం అన్నారు. నాటి కాంగ్రెస్ పెద్దలు ముందుచూపుతో నిర్మించిన బహుళార్థక సార్థక ప్రాజెక్టుతో మన జీవితాల్లో వెలుగులు నిండాయి. అమర జీవులకు నివాళులు అన్నారు. శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా అత్యధిక స్థాయిలో విద్యుత్తు ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవు, 2029-30 వరకు కావలసిన విద్యుత్తు తెలంగాణ రాష్ట్రంలో అందుబాటులో ఉందని ఆయన తెలిపారు.

## కష్టాలను ధైర్యంగా ఎదుర్కొందాం

- మళ్ళీ మంచిరోజులు వస్తాయి
- మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్



**పులివెందల,జూన్ 24 (వార్తాప్రభ) :** పులివెందులలోని భాకరాపురంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమయ్యారు. అందరినీ పేరుపేరునా పలకరించి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ నేతలతో కూడా చర్చించారు. కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడవద్దు, పార్టీ అండగా ఉంటుందని, అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని వివరించారు. రానున్న కాలంలో ప్రతీ కార్యకర్తకు తనతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుందని వైఎస్ జగన్ భరోసానిచ్చారు. మనం చెప్పిన మంచి పనులన్నీ చేశాం, మనం చేసిన మంచి ప్రతీ కుటుంబంలో ఉంది, అందుకే ప్రజలకు మన పైనే విశ్వాసం ఉందని వైఎస్ జగన్ అన్నారు. నిరంతరం ప్రజాశ్రేయస్సుకు అనుగుణంగా అడుగులు వేయాలని శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పులివెందులలోని క్యాంపు కార్యాలయం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలతో కిక్కిరిసిపోయింది. కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు నేతలు అండగా నిలబడాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు వైఎస్ జగన్ సూచించారు. అనంతరం రోడ్డు మార్గం లో సతీమణి భారతి తో కలసి బెంగుళూరు ప్రయాణమయ్యారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసిన తెలుగు సినీ నిర్మాతలు



**విజయవాడ, జూన్ 24 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను సినీ పరిశ్రమ తరపున అభినందించడానికి అపాయింట్మెంట్ అడిగినట్టు, తమ విజ్ఞాపనకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించినట్టు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తెలియచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో మాట్లాడతానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యలపై పూర్తి స్థాయిలో చర్చించలేదనీ, త్వరలోనే మరోసారి కలిసి చిత్ర పరిశ్రమ సమస్యలు, రాష్ట్రంలో సినీ రంగ విస్తరణకు ఉన్న అవకాశాలపై చర్చిస్తామని తెలిపారు. సోమవారం మధ్యాహ్నం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో తెలుగు సినీ నిర్మాతలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కందుల దుర్గేష్, నిర్మాతలు సి.అశ్వనీదత్, ఎ.ఎం.రత్నం, డి.సురేష్ బాబు, ఎస్.రాధాకృష్ణ (చినబాబు), దిల్ రాజు, భోగవల్లి ప్రసాద్, డి.వి.వి.దానయ్య , సుప్రియ, ఎన్.వి.ప్రసాద్, బన్నీ వాసు, నవీన్ ఎర్నేని, నాగవంశీ, టి.జి.విశ్వప్రసాద్, వంశీ కృష్ణ, వై.రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో మంత్రి నారా లోకేష్ బాధ్యతల స్వీకరణ

- విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధుల అభినందనలు
- మెగా డీఎస్సీ విధివిధానాల ఫైలుపై లోకేష్ తొలి సంతకం





**అమరావతి,జూన్ 24 (వార్తాప్రభ) :** రాష్ట్ర మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సచివాలయంలో సోమవారం నిరాడంబరంగా బాధ్యతలు స్వీకరించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ సచివాలయంలోకి అడుగుపెట్టిన లోకేష్ 4వ బ్లాక్ ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నంబర్ - 208 చాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. మెగా డీఎస్సీ విధివిధానాలకు సంబంధించిన ఫైలుపై లోకేష్ తొలిసంతకం చేసి, కేబినెట్ కు పంపారు. పలువురు విద్యార్థి, ఉపాధ్యాయ సంఘ నాయకులు లోకేష్ ను కలిసి అభినందనలతో ముంచెత్తారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, ఎస్.సవిత, టీజీ భరత్, మాజీ ఎంపీ గల్లా జయదేవ్, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు, భాష్యం ప్రవీణ్, నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్ బాబు, వేపాడ చిరంజీవి, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం కోఆర్డినేటర్ వేమూరి రవికుమార్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, ప్రధాన కార్యదర్శి రవినాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం, మాజీ ఎమ్మెల్సీలు వైవీబీ రాజేంద్రప్రసాద్, ఏఎస్ రామకృష్ణ, బుద్దా నాగ జగదీష్, అంగర రామ్మోహన్ రావు, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ నాగుల్ మీరా తదితరులు లోకేష్ ను కలిసి అభినందనలు తెలిపారు.

## రామోజీరావు సంస్మరణ సభ ఏర్పాట్లు వేగవంతం చేయండి

- అధికారులకు మంత్రి పార్థసారథి ఆదేశం



**పెనమలూరు,జూన్ 24 (వార్తాప్రభ) :** పద్మ విభూషణ్ గ్రహీత, రామోజీ గ్రూప్ సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు సంస్మరణ సభ ఏర్పాట్లు వేగవం తంగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. ఈనెల 27వ తేదీన రామో జీరావు సంస్మరణ కార్యక్రమం నేపథ్యంలో సోమవారం సాయంత్రం పెనమలూరు మండలం తాడిగడప- ఎనికేపాడు నూరడుగుల రహదారి మార్గంలో శ్రీ చైతన్య కళాశాల ఎదురుగ చేపట్టిన సంస్మరణ సభ ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. ఈ సంస్మరణ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేయుచున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. సభా ప్రాంగణంలో పందిరి, ప్రధాన వేదిక, గ్యాలరీలు, బారికేడింగులు కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలన్నారు. సభకు విచ్చేయు ముఖ్య అతిథులకు, ప్రజలకు, జర్నలిస్టులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు పార్కింగ్ ప్రదేశాలు, రహదారి మార్గంలో ఎలాంటి చెత్తాచెదారాలు లేకుండా పారిశుధ్యం నిర్వహించాలన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఉయ్యూరు ఆర్డీఓ డి రాజు, తాడిగడప మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, డ్రైనేజీ ఈ ఈ విజయలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

## జులై మూడో వారంలో ఏపీ అసెంబ్లీ సమావేశాలు

**హైదరాబాద్, జూన్ 24 (వార్తాప్రభ) :** ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇటీవల రెండ్రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక అనంతరం ముగిసిన సమావేశాలు పూర్తి స్థాయిలో అసెంబ్లీ సమావేశాలు జరపాలని భావిస్తున్న ప్రభుత్వం ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం తెలిసిందే. ఇటీవల రెండ్రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగినా... సభ్యుల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నికతో ఆ సమావేశాలు ముగిశాయి. ఈ నేపథ్యంలో, పూర్తి స్థాయిలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. జులై మూడో వారంలో అసెంబ్లీ సమావేశాలు జరిపే అవకాశం ఉంది. త్వరలోనే తేదీలు ఖరారు చేయనున్నారు. ఆగస్టు నుంచి మార్చి వరకు అవసరమైన రాష్ట్ర బడ్జెట్ ఆమోదానికి ఈ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ గడువు జులై నెలాఖరుతో ముగియనుంది. కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని తాజా బడ్జెట్ కు రూపకల్పన చేయనున్నారు. అంతేకాకుండా, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఉపసంహరణ బిల్లు, పలు ఇతర బిల్లులను కూడా ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి.

## అభివృద్ధి బాటలో "శ్రీ బ్యాంకు"

- సి.హెచ్.ఎస్.ఎస్.ఆర్.కె. చౌదరి

**కాకినాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** శ్రీ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు అభివృద్ధి పథంలో పయనిస్తూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన ప్రగతి సాధించిందని బ్యాంకు ఛైర్మన్ సి.హెచ్.ఎస్.ఎస్.ఆర్.కె. చౌదరి తెలిపారు. స్థానిక జవహర్ వీధిలో గల బ్యాంకు కార్యాలయంలో జూన్ 23 ఆదివారం బ్యాంకు ఛైర్మన్ సి.హెచ్.ఎస్.ఎస్.ఆర్.కె. చౌదరి అధ్యక్షతన మహాజన సభ జరిగింది. ఈ సందర్భంగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వై.ఎల్. చౌదరి బ్యాంకు ప్రగతిని వివరించారు. గత ఆర్థిక సంవత్సరం రూ.40 లక్షలు లాభం ఆర్జించిందన్నారు. శ్రీ బ్యాంకు రూ. కోటి పదిహేను లక్షల (రూ. 1కోటి 15లక్షలు) షేరు ధనంతో, రూ. 16 కోట్ల రుణాలతో, రూ. 38 కోట్ల వ్యాపారం చేసింది అన్నారు. రూ. 2.15 కోట్లు స్వంత నిధులు కలిగి, రూ. 4.50 కోట్లు రిజర్వు బ్యాంకు వారి ఆదేశాను సారం ప్రభుత్వ బాండ్లులో పెట్టుబడి పెట్టడం జరిగిందన్నారు. బ్యాంకు స్థాపించిన మొదటి ఏడాది నుండి లాభాలు ఆర్జిస్తూ.. 24 సంవత్సరాలుగా నూటికి నూరు శాతం అప్పులు వసూలు చేస్తూ నికర నిరర్థక ఆస్తులు సున్నా శాతం సాధించింది అన్నారు(ఎన్.పి.ఏ. 0%). ప్రతి ఏడాది వలే ఈ సంవత్సరం "ఏ" గ్రేడు ను సాధించందన్నారు. ఈ ఏడాది 12% డివిడెండ్ ప్రకటించేందుకు మహాజన సభ ఆమోదం తెలిపిందన్నారు. బ్యాంకును ప్రగతి పథంలో నడిపిస్తున్న యాజమాన్యాన్ని ఖాతాదారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ ఛైర్మన్ నల్లం వెంకట రమణ, డైరెక్టర్లు మెర్ల జయశంకర్, చుండ్రు జానకి రామ్ ప్రసాద్, సురేష్ కుమార్ శర్మ, వినోద్ కుమార్ అగర్వాల్, వీరన్న చౌదరి, బళ్ల వీరాంజనేయులు, జి.బి.ఎమ్. తాయారు మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖలో మెరుగైన సేవలు

- వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖల మంత్రి సత్యకుమార్ యాదవ్



**గుంటూరు,జూన్ 24 (వార్తాప్రభ) :** వైద్య ఆరోగ్య శాఖలో సేవల్ని మరింత మెరుగుపర్చడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలనీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్యాబినెట్ మీటింగ్ చెప్పారని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖల మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ముఖ్యమంత్రి ఆశయాలకనుగుణంగా మనమందరం కలిసికట్టుగా, బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. డయేరియా ప్రబలిన తర్వాత చేపట్టే చర్యల కంటే ముందస్తు చర్యల వల్ల ప్రాణాల్ని కాపాడినవారవుతారని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఏ విధంగా నీరు కలుషితమవుతోందన్న అంశంపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పనిచేయాలన్నారు. డయేరియాతో పాటు సీజనల్ వ్యాధులు, కీటక జనిత వ్యాధులపై ఏపీ సచివాలయం నుండి ఆయా జిల్లాల డిఎంహెచ్వోలు, డిసిహెచ్ యస్‌లు, జిజిహెచ్‌ల సూపరింటెండెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డయేరియాపై మీడియాలో పుంఖాను పుంఖాలుగా వార్తలొస్తాయని, చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరించొద్దని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితిని చూసి సిగ్గుపడాలన్నారు. ఏదో మమ అనిపించుకుని పైవారికి చెప్పాశాం కదా అనే వైఖరి సరికాదన్నారు. డయారియా ప్రబలి కేసులు పెరిగాక ఆందోళన పడడం కంటే క్షేత్ర స్థాయిలో ముందే అలెర్ట్ అయి ముందస్తుగా గుర్తించగలిగితే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. మిగతా శాఖలతో సమన్వయం చేసుకుని పనిచేస్తే చాలా వరకు నివారించగలిగేవారన్నారు. డయారియా ప్రబలుతున్నా కింది స్థాయి సిబ్బంది ఏంచేస్తున్నారని మంత్రి ప్రశ్నించారు. పైఅధికారుల పర్యవేక్షణ కూడా పటిష్టంగా ఉండాలన్నారు. ఉద్యోగ ధర్మమే కాకుండా సామాజిక బాధ్యతగా వ్యవహించాలని, ప్రజల ప్రాణాలకు జవాబుదారులుగా ఉండాలని మంత్రి ఉద్ఘాటించారు. క్లోరినేషన్ సరిగా జరుగుతోందా లేదా అనే విషయం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంబంధిత శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలన్నారు. పరిసరాల శుభ్రతే కాకుండా వ్యక్తిగత శుభ్రత విషయంలో కూడా ప్రజల్లో అవగాహన కలిగించాలన్నారు. 271 వాటర్ సోర్సెస్ లను గుర్తించిన వెంటనే ప్రజల్లో అవగాహన కలిగించి ఉంటే ఈ పరిస్థితి ఎందుకొస్తుందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆయా గ్రామాల్లో డప్పు వేయించి ప్రజల్ని అప్రమత్తం చేయాల్సి ఉండేదనీ, వారిలో అవగాహన కూడా కల్పించాల్సి బాధ్యత మనపై ఉందనీ మంత్రి సూచించారు. 27 ఏళ్ల యువకుడు డయేరియా వల్ల చనిపోతే ఏం సమాధానం చెప్తారన్నారు. ఉద్యోగులు ఉదాసీనంగా నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. బద్ధకాన్ని వీడాలన్నారు. గతంలోలా ఈ ప్రభుత్వం హయాంలో వ్యవహరిస్తే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఉండొద్దన్నారు. వైద్య ఆరోగ్య శాఖను ప్రక్షాళన చేసే దిశగా మునుముందు చర్యలుంటాయన్నారు. త్వరలో జిల్లాల్లో పర్యటించి ఆసుపత్రుల పనితీరును పరిశీలిస్తానన్నారు. ఆసుపత్రుల్ని బలోపేతం చేసేందుకు ఏమేమి చర్యలు తీసుకోవాలో తెలుసుకుంటామని, లోటుపాట్లను సరిదిద్దుతామనీ చెప్పారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల విషయంలో కూడా అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, కార్యదర్శి డాక్టర్ మంజుల, ఆరోగ్యశ్రీ సిఇవో లక్ష్మీషా, డిఎంఇ డాక్టర్ నరసింహం, డిహెచ్ డాక్టర్ పద్మావతి తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

వార్తాప్రభ - పంచాంగం

మంగళవారము 25-6-2024

1946 క్రోధి

శ్రీ క్రోధి నామ సంవత్సరం

ఉత్తరాయణం

జ్యేష్ఠ మాసం

కృష్ణ పక్షము, గ్రీష్మ ఋతువు

మంగళవారము, జూన్ 25, 2024

రాహుకాలం - 15:36 నుండి 17:15 వరకు

యమగండం - 09:01 నుండి 10:40 వరకు

అమృత ఘడియలు - 03:19, జూన్ 26 నుండి 04:49, జూన్ 26 వరకు

దుర్ముహూర్తం - 08:11 నుండి 09:03 వరకు

తిథి - చవితి 23:11 వరకు

నక్షత్రం - శ్రవణం 14:32 వరకు




వార్తాప్రభ తెలుగు దినపత్రిక క్లాసిఫైడ్స్

రోజుకు రూ.300/- మాత్రమే

మినిమం 1X6 నెలకు : రూ.1999/-

మరిన్ని వివరాలకు : 9347993188

- అమ్మకం
- అద్దెకు
- కంప్యూటర్
- ఫర్నీచర్స్
- స్థలం
- ఆటోమొబైల్స్
- కావలెను
- సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా సంతోషంగా ఉంటారు. మీ కుటుంబ సభ్యులందరూ చాలా బిజీగా ఉంటారు. చిన్న పిల్లలు సరదాగా కనిపిస్తారు. మీరు ఈరోజు ప్రయాణాల వల్ల ప్రయోజనం పొందుతారు. ఈరోజు ఉన్నతాధికారితో వాగ్వాదం జరిగే అవకాశం ఉంది.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ జీవిత భాగస్వామితో సరదాగా గడుపుతారు. అంతేకాదు పార్టీలో కొంత సమయం గడుపుతారు. మీరు వ్యాపారంలో జాగ్రత్తగా ఉండాలి. అప్పుడే మీకు లాభం కనిపిస్తుంది. భౌతిక సంతోషం యొక్క సాధనాలు పెరుగుతాయి.

**మిథున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు కొత్త ప్రణాళికలు వేసుకుంటారు. మీ అప్పులు తగ్గొచ్చు. ఈరోజు మీ పిల్లల నుండి మీకు పూర్తి మద్దతు లభిస్తుంది. స్నేహితులతో చాలా సరదాగా గడుపుతారు. అయితే కొన్ని విషయాలలో జాగ్రత్తగా ఉండాలి.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఆధ్యాత్మిక, మతపరమైన కార్యక్రమాలలో ఎక్కువ సమయం గడుపుతారు. ఇందులో కొంత డబ్బు కూడా ఖర్చవుతుంది. మీ మనస్సు సంతోషంగా ఉంటుంది. సమాజంలో మీ గౌరవం పెరుగుతుంది.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు సాయంత్రం ఏదో ఒక రాజకీయ కార్యక్రమంలో గడుపుతారు. ఇది మీ మనస్సును తేలికగా ఉంచుతుంది. పని ప్రదేశంలో కూడా వాతావరణం మీకు అనుకూలంగా ఉంటుంది. ప్రత్యర్థులు బలంగా ఉంటారు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సమస్యల నుంచి మంచి ఉపశమనం లభిస్తుంది. శత్రుత్వంతో పాటు, మీ వివాదాలు కూడా ముగుస్తాయి. ఇది మిమ్మల్ని సంతోషపరుస్తుంది. మీ కుటుంబంలో కొన్ని శుభ కార్యక్రమాలు నిర్వహించొచ్చు.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారి ఉద్యోగులకు ఈరోజు కార్యాలయంలో సానుకూల ఫలితాలొస్తాయి. కొన్ని సందర్భాల్లో బంధువుల నుంచి శుభవార్తలు అందే అవకాశం ఉంది. ఈరోజు వ్యాపారం చేసే వారికి డబ్బుల వర్షం కురుస్తుందేమో అనిపిస్తుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు అనేక పనుల్లో విజయం సాధిస్తారు. ఈరోజు మీరు సమీపంలో లేదా చాలా దూరం ప్రయాణించగలరు. ఈ కారణంగా మీ కుటుంబసభ్యులు చాలా సంతోషంగా కనిపిస్తారు. మీరు తినడానికి, త్రాగడానికి ఉత్తమమైన వాటిని పొందుతారు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు కొత్త ప్రణాళికల వల్ల వ్యాపారంలో విజయవంతంగా ఉంటుంది. దీనివల్ల భవిష్యత్తులో మీకు భారీ ఆర్థిక ప్రయోజనాలు రావొచ్చు. మీకు భవిష్యత్తు గురించి పెద్దగా భయం ఉండదు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఆర్థిక లావాదేవీలలో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే అదృష్టం మీకు అనుకూలంగా ఉండదు. అటువంటి పరిస్థితిలో, మీ-రు ఎవరినీ విశ్వసించాల్సిన అవసరం లేదు. ఇది మీ శౌర్యాన్ని పెంచుతుంది.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు న్యాయపరమైన పనులకు ఈరోజు ఫలప్రదం అవుతుంది. పెండింగులో ఉన్న పనులు ఈరోజు పూర్తి అవుతాయి. ఈరోజు వ్యాపార రంగంలో, మీ అభిప్రాయాలను పూర్తిగా ఇతరుల ముందు ప్రదర్శించగలుగుతారు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు మతపరమైన కార్యక్రమాల పట్ల చాలా ఆసక్తి ఉంటుంది. మీ కుటుంబంలో కొన్ని పూజలను కూడా నిర్వహించొచ్చు. ఈ కారణంగా కుటుంబంలోని పెద్ద సభ్యులు బిజీగా కనిపిస్తారు. ఈరోజు మీకు మంచిగా ఉంటుంది.

# మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా స్థిరపడాలి : ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్,జూన్ 24 (వార్తాప్రభ) :** మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా స్థిరపడి,వారి కాళ్లపై వారు నిలబడాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. సోమవారం గొడారిగుంట ఆయన నివాసం వద్ద ఇద్దరి నిరుపేద మహిళలకు పంతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపూరు గ్రామానికి చెందిన విజయలక్ష్మి,నాగ వీరలక్ష్మి అనే ఇద్దరు మహిళలకు కుటుంబ పోషణ నిమిత్తం కుట్టుమిషన్లు అందించడం జరిగిందన్నారు. ప్రస్తుత సమాజంలో మగవాడి సంపాదనతో పాటు ఆడవారు కూడా ఎంతో కొంత సంపాదిస్తే కుటుంబంలో ఏలోటు లేకుండా ముందుకు సాగుతుందని, రాబోయే రోజుల్లో ఈ కుటుంబాలకు ఏకష్టం వచ్చినా జనసేన పార్టీ నుండి సహాయం అందిస్తామని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ జనసేన పార్టీ మండల కార్యదర్శి వేణు,జనసేన నాయకులు సలాది శ్రీను,శాండీ తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు కు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్,ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షులు నూకసాని బాలాజీ యాదవ్ తో కలిసి బి. సి నేతలు పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, అప్పనబోయిన నరసింహ యాదవ్,బోధనబోయిన అరుణ్ యాదవ్ శుభాకాంక్షలు తెలుపుతున్న చిత్రం

-అమరావతి,జూన్ 24 (వార్తాప్రభ) :

# ఏపీ లైవ్ స్టాక్ అసిస్టెంట్స్ సర్వీస్ అసోసియేషన్ ఉమ్మడి కృష్ణాజిల్లా ఎన్నికలు ఏకగ్రీవం

- అధ్యక్షునిగా వీరబాబు కార్యదర్శిగా రామకృష్ణ




**మచిలీపట్నం,జూన్ 24 (వార్తాప్రభ) :** పశుసంవర్ధ శాఖకు సంబంధించిన ఏపీ లైవ్ స్టాక్ అసిస్టెంట్స్ సర్వీస్ అసోసియే షన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షునిగా పెడన మండలం దావోజీ పాలెం గ్రామానికి చెం దిన ముక్కు వీరబాబు కార్యదర్శిగా కే రా మకృష్ణ లు ఎన్నికయ్యారు. విజయవాడ లోని లబ్బీపేట వెట్ హోమ్ లో ఈ ఎన్నికలు నిర్వహించారు.అధ్యక్ష కార్యదర్శి తో పాటు మిగిలిన కార్యవర్గం అంతా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాధ్యక్షులుగా టి రవికు మార్ కోశాధికారిగా జే రామకృష్ణ ఉపాధ్యక్షులుగా ఎం నరేష్ జి రాజకుమారి కె శ్రీనివాసరావు సంయుక్త కార్యదర్శులు గా జి జ్యోతి ఎస్ రాజేష్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికను రాష్ట్ర నాయకులు పర్యవేక్షించారు. జిల్లా చైర్మన్ ఎ వెంకటేశ్వరరావు రాష్ట్ర చైర్మన్ బి సేవా నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ రాష్ట్ర అధ్యక్షులు బి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణం నిలుపుదల చేయాలి

- కలెక్టరుకు వినతిపత్రం అందజేసిన భాజపా నేత ధనరాజ్



**కాకినాడ రూరల్,జూన్ 24 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్, తిమ్మాపురం గ్రామ పంచాయితీ పరిధిలో గల సర్వే నెం.329/2 భూమిలో హైటెన్షన్ వైరు కరెంటు లైను క్రింద ఉన్న రోడ్డు మార్జిన్, కాలువ గట్టును కలుపుకొని ఈ నిర్మాణం జరుగుతుందని ఈ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి కాళ్ళ ధనరాజ్ కలెక్టరు సగిలి షన్మోహన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ ప్రాంతంలో ప్రైవేటు వ్యక్తుల భూమి లేదని,దానిలో ఎలా "గుడా" వారు ఈ అక్రమ నిర్మాణానికి అనుమతి ఇచ్చారో విచారణ జరిపించాలని ఇరిగేషన్ శాఖ సర్వే రిపోర్టు, ఆర్ అండ్ బి రోడ్డు సర్వే రిపోర్టు పరిశీలించి,ఈ అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలుపుదల చేయించాలని కోరారు. ఈ అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నవారిపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టరు సగిలి షన్మోహన్ ను కోరారు.

# రావి సురేష్ రెడ్డి, ఏసిపి భాస్కర్ రావులను డిస్మిస్ చేయాలి

- అక్రమ కేసులు బనాయించి రాజ్యాంగాన్ని,చట్ట ఉల్లంఘనకు పాల్పడిన అధికారులను డిస్మిస్ చేయాలి
- నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**విజయవాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** అధికార దుర్వినియోగానికి పాల్పడి చట్టానికి విరుద్ధంగా ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ కె.ఆర్. సూర్యనారాయణ గారిపై నిరాధార ఆరోపణలు మోపి, అక్రమంగా కేసులు బనాయించి వేధించిన అధికారులను,వారి కుటుంబం ను మానసిక వేదనకు గురి చేసిన రావి సురేష్ రెడ్డి, ఏసిపి భాస్కర్ రావులను సర్వీస్ నుండి డిస్మిస్ చేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావులు ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ సంఘ నాయకుడుగా ఉద్యోగుల పక్షాన ఉద్యోగుల జిపిఎఫ్ అకౌంట్లో మాయమైన 500 కోట్ల డబ్బుల మతలబు గురించి, సిపిఎస్ పై ఉద్యోగులకు ఇచ్చిన హామీ గురించి ,ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రథమ పౌరుడు గవర్నర్ కి ఇచ్చిన వినతి పత్రం సమర్పించడం ప్రజాస్వామ్యం కల్పించిన హక్కు. తప్పులను ఎత్తి చూపినందుకు కె.ఆర్. సూర్యనారాయణ పై వ్యక్తిగతంగా కక్ష కట్టి వారిని, వారి కుటుంబాన్ని పలువురు అధికారులు వేధింపులకు గురి చేశారని తెలిపారు. నిరాధార ఆరోపణలు చేసి రాజ్యాంగ వ్యతిరేకంగా వ్యవహరించిన ఉన్నతాధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వారిపై విచారణకు ఆదేశించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు రక్షణ కల్పించినప్పటికీ విచారణ పేరుతో పిలిపించి చంపేస్తామని బెదిరించడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటుగా అభివర్ణిస్తూ ఆ విధంగా ప్రవర్తించిన అధికారులను వెంటనే డిస్మిస్ చేయాలని కోరారు. ఈ విషయంలతో ఏమాత్రం సంబంధం లేని కె.ఆర్. సూర్యనారాయణ కుటుంబాన్ని మానసికంగా చిత్ర హింసకు గురి చేసిన,అధికార దుర్వినియోగానికి పాల్పడిన రావి సురేష్ రెడ్డి, భాస్కర్ రావు లను సర్వీస్ నుండి డిస్మిస్ చేయాలని కోరారు.

# నట గాయకుడు జిత్.మోహన్ మిత్రకు బాలీవుడ్ గాయకుడు ముఖేష్ జీవిత సాఫల్య పురస్కారం



**కాకినాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** నట గాయకులు, ఆర్కెస్ట్రా పితామహుడు శ్రీపాద జిత్ మోహన్ మిత్ర తొలిసారి పాడిన ముఖేష్ పాటకు 73 సంవత్సరాలు నిండిన సంధర్భంగా రావు అండ్ రావు కళా పీఠం ఆధ్వర్యంలో ముఖేష్ జీవిత సాఫల్య పురస్కారం అందించారు. ఈ కార్యక్రమానికి ముద్రగడ ఏసుబాబు జ్యోతి ప్రకాశనం చేయగా దొండపాటి సత్యం బాబు సభాధ్యక్షత వహించగా, నూజిల్ల సూరిబాబు వ్యాఖ్యాత గా వ్యవహరించారు. ముఖ్య అతిధులుగా మాజీ ఎంపీలు ఉండవల్లి అరుణ్ కుమార్, జి.వి.హర్షకుమార్, ఆత్మీయ అతిధులుగా సూరపురెడ్డి తాతారావు, పివియస్. కృష్ణారావు, మాజీ డీయస్పి రామ సత్యనారాయణ, తురగ సూర్యారావు, ప్రసాద రాజు, బి.సీతారామారావు, జె.శివప్రసాద్, వి.జగపతిరావు, రవీంద్ర నాథ్ గిరి హాజరయ్యారు. జిత్ మోహన్ మిత్ర 73సంవత్సరాలుగా తన ఆర్కెస్ట్రా ద్వారా బాలీవుడ్ గాయకుడు ముఖేష్ పాటలు పాడి అలరిస్తున్నారని ఈ సంధర్భంగా వారికి జీవిత సాఫల్య పురస్కారం అందించటం సముచితమని అతిథులు,కమిటీ సభ్యులు జిత్ మోహన్ చేసిన కృషిని అభినందించి,పురస్కారం అందించి ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా పురస్కార గ్రహీత జిత్ మోహన్ మిత్ర అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్కెస్ట్రా గాయనీ గాయకులు జిత్ మోహన్ మిత్ర, డా.వంక బాలకృష్ణ,లక్ష్మీ తులసి,డా.గిరజాల సోమరాజు నాయుడు,పోస్టల్ ప్రసాద్,విశ్వనాథ్,రవీంద్ర నాథ్ గిరి, పలు ముఖేష్ పాటలు పాడి అలరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఆనంద్,లక్ష్మణరావు,డి.ఎస్.శ్రీనివాస్, శ్రీపాద శంకర రావు, బషీర్, నాగేంద్ర, శ్రీమతి సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

# ఏపి ఈసెట్ నోటిఫికేషన్ విడుదల చేసిన కన్వీనర్

- ఫార్మసీ డిప్లొమా అభ్యర్థులకు ప్రత్యేక నోటిఫికేషన్ : డాక్టర్ నవ్య
- తదుపరి దశ అడ్మిషన్లలో అగ్రికల్చర్ డిప్లొమా అభ్యర్థులు

**విజయవాడ, జూన్ 24 (వార్తాప్రభ) :** ఏపిఈసెట్ నోటిఫికేషన్ విడుదల అయ్యింది. అడ్మిషన్ల కన్వీనర్ డాక్టర్ నవ్య వివరాలను అందిస్తూ ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు , రిజిస్ట్రేషన్ కోసం జూన్ 26 నుండి 30వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. సర్టిఫికెట్ల అప్ లోడ్ కు జూన్ 27 నుండి జూలై 3 వరకు అనుమతిస్తామన్నారు. జూలై 1 నుండి 4వ తేదీ వరకు ఆప్షన్స్ నమోదు, 5 న మార్పులకు అవకాశం ఉందని డాక్టర్ నవ్య పేర్కొన్నారు. సీట్ల ఎలాట్మెంట్ జూలై 8న చేయనుండగా, 9 నుండి 15 వరకు సెల్ఫ్ జాయినింగ్ , కళాశాలలో రిపోర్టింగ్ చేయవలసి ఉండగా , జూలై 10వ తేదీ నుండే క్లాసులు ప్రారంభం అవుతాయి. ప్రస్తుత కౌన్సిలింగ్ వ్యవసాయ డిప్లొమా మినహా ఇంజనీరింగ్ లో డిప్లొమా హోల్డర్లకు మాత్రమే వర్తిస్తుంది. అగ్రికల్చర్ డిప్లొమా అభ్యర్థులు తదుపరి దశ అడ్మిషన్లలో చేర్చబడతారు. ఫార్మసీ డిప్లొమా అభ్యర్థులకు ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేయబడుతుందని కన్వీనర్ డాక్టర్ నవ్య వివరించారు.

# జూన్ 29 విజయవాడలో జరిగే పి.డిఎస్.యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి



**విజయవాడ, జూన్ 24 (వార్తాప్రభ) :** పిడిఎస్ యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్ ను సోమవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో పిడిఎస్ యు జాతీయ కన్వీనర్ ఎం రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ విద్యాసాధన కై, ప్రభుత్వ విద్యా పరిరక్షణకై నిరంతరం ఉద్యమిస్తున్న పిడిఎస్. యు విద్యారంగంలో వస్తున్న మార్పుల్ని చర్చించేందుకు ఈనెల 29న కౌన్సిల్ ను విజయవాడలో బాలోత్సవ భవనం జరుగుతుంది అన్నారు. వైద్య విద్య ప్రవేశాలు కోరకు నిర్వహించే నీట్ ను రద్దు చేసి రాష్ట్ర స్థాయిలో ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ పది సంవత్సరాలలో 14 సార్లు పేపర్ లీక్ అయ్యింది. ఎన్టీఎ పరీక్షలు నిర్వహించడంలో విఫలమైందని ఎద్దేవా చేశారు. పిడి ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కొత్త గా ఏర్పడి టిడిపి ప్రభుత్వం 35 టీచర్ ఖాళీలు భర్తీ చేయాలని. అలాగే మెగా డిఎస్సీ తక్షణమే ప్రకటించాలి అన్నారు. డిసెంబర్ లో తీయడం ద్వారా విద్యార్థులు సిలబస్ కాక తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. లీకులు, ఫలితాల్లో గందరగోళం సృష్టిస్తూ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక హోదా, విభజన హామీలు, కేంద్రీయ విద్యాసంస్థల ఏర్పాటు పైన, విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకై పి డి ఎస్ యు ముందుండి పోరాడిందన్నారు. అలాగే సంక్షేమ హాస్టల్స్ ప్రభుత్వ పాఠశాలలు ఉన్నత సాంకేతిక విద్యాసంస్థల్లో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలపై భవిష్యత్ కార్యక్రమం రూపొందించి, విద్యార్థులను చైతన్యపరిచి ఉద్యమించేందుకు సన్నద్ధం చేస్తోందన్నారు. పిడిఎస్ యు తన సంస్థ నిర్మాణాన్ని మరింత పటిష్టపరుచుకునేందుకు జూన్ 29న విజయవాడలో జరుగు రాష్ట్రస్థాయి జనరల్ కౌన్సిల్ ను విద్యార్థులు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు తమ వంతు సహాయ ,సహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర నాయకులు కె.భాను ప్రసాద్ , పి.డి.ఎస్.యు. నాయకులు రవితేజ, దినేష్, సాయి కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# జీజీహెచ్ లో వాలంటీరుగా సేవలు అందించేందుకు అవకాశం కల్పించాలి:మల్లాడి రాజేంద్రప్రసాద్ వినతి

- సానుకూలంగా స్పందించిన కలెక్టరు




**కాకినాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో తమ ట్రస్టు ఆధ్వర్యంలో రోగులకు స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు అవకాశం కల్పించాలి కోరుతూ కాకినాడ జగన్నాధపురంకు చెందిన మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ , కాకినాడ పార్లమెంట్ జనసేన ఎలక్షన్ కమిటీ సభ్యులు డా. మల్లాడి రాజేంద్రప్రసాద్ కలెక్టరు సగిలి షన్మోహన్ కోరారు. సోమవారం కాకినాడ జిల్లాకు నూతనంగా నియమితులైన కలెక్ట ర్ ఎస్ షన్మోహన్ ను మర్యాద పూర్వ కంగా కలిసి పూల గుచ్ఛం , దుశ్శాలు వాలతో సన్మానించారు. అనంతరం తమ ట్రస్టు ఆధ్వర్యంలో గత దశాబ్ద కాలంగా కాకినాడ సిటీ, రూరల్ నియోజకవర్గాలలో తమ ట్రస్టు ద్వారా విద్య, వైద్యం ఉచితంగా అందించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించామని తెలిపారు. దానిలో భాగంగానే కాకినాడ సిటీ, రూరల్ నియోజకవర్గాలలో జనసేన, తెలుగు దేశం, భాజపా కార్యకర్తలకు,నాయకులకు జీజీహెచ్,కాకినాడ నందు ఆరోగ్య సేవలు అందించేందుకు ట్రస్టు ఖర్చులతో వాలంటీర్ ను నియమించుటకు అనుమతి కోరగా ట్రస్టు సేవల అభినందిస్తూ వాలంటీరు నియామకానికి అంగీకరించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి,కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ కు ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ రాజేంద్రప్రసాద్ జిల్లా కలెక్టరుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్యాన్సర్ పేషెంట్ కు దేవాంగ యూత్ ఆర్థిక సహాయం



**పెడన,జూన్ 24 (వార్తాప్రభ) :** గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామానికి చెందిన పేరిశెట్టి అశ్విని కుమార్ , చేనేత వృత్తి జీవనాధారం ఈయన గత రెండు సంవత్సరాల నుండి ప్రాంక్యాల్సిస్ క్యాన్సర్ తో బాధపడుతూ జీవనాన్ని గడుపుతున్నాడు. ఈ వ్యాధి వైద్యం నిమిత్తం ఇప్పటికే పలు హాస్పిటల్ లో పది లక్షలకు పైగా ఖర్చు చేశారు. తదుపరి వైద్యం నిమిత్తం లక్షల్లో ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు. వారికి ఉన్నదంతా ఇప్పటివరకు వైద్యానికి ఖర్చు పెట్టేశారు .ఇప్పుడు నేత నేసుకుంటేనే తినే పరిస్థితి ఏర్పడిందని కావున ఏదైనా సహాయం అందించమని మన దేవాంగ యూత్ సేవాసమితిని కోరారు. నేపథ్యంలో దేవాంగ యూత్ సేవాసమితి మరియు దేవల మహర్షి అను వాట్సప్ సముదాయాల లో ఈ సమస్యను తెలియజేయగా అందులోని సభ్యులు స్వచ్ఛందంగా ఆర్థిక సహాయం అందించారు. వీటి ద్వారా వచ్చిన 31400 /- రూపాయలను దేవాంగ యూత్ సభ్యులు సోమవారం పేరిశెట్టి అశ్విని కుమార్ కి అందించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి దేవాంగ యూత్ సభ్యులు ఈ సందర్భంగా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా యూత్ సభ్యులు పుచ్చల సుబ్రహ్మణ్యం ,పింజల రవీంద్ర , యర్ర సుబ్రహ్మణ్యేశ్వర రావు, బుసం దణపతి కప్పలదొడ్డి గ్రామ సర్పంచ్ ,యక్కాల నాగరాజు, అరుణ శ్రీ సొసైటీ మాజీ ప్రెసిడెంట్ గుత్తి నేతాజీ ,పేరుశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదులను గడువు లోగా పరిష్కరించాలి

**అమలాపురం,జూన్ 24 (వార్తాప్రభ) :** ప్రజా ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ పనితీరు పట్ల విశ్వసనీయతను అర్జీదారులలో పెంపొందించాలని జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా అధికారులను ఆదే శించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో సాధారణ ఎన్నికల అనంతరం తొలిసారిగా ప్రజా సమ స్యల పరిష్కార వ్యవస్థ పేరిట అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని స్థానిక గోదావరి భవన్ నందు జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించి సుమారు 125 ఫిర్యాదులను అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు స్వీక రించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారించి నిబంధనల మేరకు పరిష్కార మార్గాలు సకాలంలో చూపుతూ వ్యవస్థ పనితీరు పట్ల అర్జీదారులలో నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. గడువు దాటిన అర్జీలకు ఆస్కారం లేకుండా ఎప్పటికప్పుడు జిల్లాస్థా యి అధికారులు తమ లాగిన్ కు వచ్చిన ఫిర్యాదులను సేకరించి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారిస్తూ తగు పరిష్కార మార్గాలు సకాలంలో చూపాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ అనేది సార్వత్రిక ఫిర్యాదుల పరిష్కార హెల్ప్ లైన్ అని, పౌరులు తమ సమస్యను నేరుగా అధికారులకు అందించిన వెంటనే ఆన్లైన్ చేస్తారని తెలిపారు ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ పౌర-స్నేహ పూర్వక మాడ్యూలన్నారు. ఫిర్యాదు రిజిస్ట్రేషన్ తర్వాత, కంప్యూటర్ సిస్టమ్ ఫిర్యాదు ట్రాకింగ్ నంబర్ ని జనరేట్ చేస్తుందని, ఈ నెంబరు ద్వారా ఫిర్యాదు యొక్క పరిష్కారరోగతి తెలుసుకోవచ్చున న్నారు. ఈ వ్యవస్థ పారదర్శకతను జవాబుదారీతనాన్ని పెంపొంది స్తుందన్నారు.

# ఎడిటోరియల్

## జగన్ ఓవర్ స్మార్ట్ తోనే ఓడిపోయారా ?

జగన్ ఓవర్ స్మార్ట్ తోనే ఓడిపోయారు అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అవి ఏమిటి అన్నది చూస్తే కనుక ఎన్నికలకు ముందు మద్య పాన నిషేధం అని జగన్ ప్రకటించారు. దాని కంటే ముందు ఊరూరా పాదయాత్ర చేసినపుడు కూడా ఇదే మాట అన్నారు.మందు రేట్లు బాగా పెంచేసి మెల్లగా జనాలను మందుకు దూరం చేస్తామని కూడా జగన్ హామీ ఇచ్చారు. దాంతో జనాలు నమ్మి ఓటేశారు. తీరా అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం ఆధ్వర్యంలో మద్యం దుకాణాలను పెట్టారు. వాటి ఈక్విటీ తీసుకుని 30 ఏళ్ళకు ఇంత రావచ్చు అని ఒక అంచనా వేసి దాని మీద పెద్ద ఎత్తున ఏపీకి అప్పు తెచ్చారు.అదే సమయంలో ఏపీలో ఉన్న బ్రాండెడ్ మద్యాన్ని చాలా వరకూ తగ్గించి తాను అనుకున్న బ్రాండ్లను జగన్ ప్రవేశపెట్టారు. అయితే ఈ మొత్తం వ్యవహారం చేస్తున్నపుడు ఎక్కడా జనాల నాడిని అయితే ఆయన కనీసంగా కనిపెట్టలేకపోయారని అంటున్నారు.ఇలా మద్యం మీద చేసిన విన్యాసాలతో ఏకంగా మహిళలతో పాటు మద్యం ప్రియులు అంతా కూడా రివర్స్ అయ్యారు. మద్య పాన నిషేధం అని చెప్పి దానిని కొనసాగించడంతో మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే టైం లో తమకు అనుకూలమైన బ్రాండ్లను ఇవ్వకుండా రేట్లు పెంచేసి నాసి రకం మందును అమ్మడంతో మద్యం ప్రియులు ప్రభుత్వం మీద కసి పెంచుకున్నారు.ఇలా చూస్తే కనుక ఏకంగా 20 శాతం మంది జగన్ ప్రభుత్వం మీద అసమ్మతితో దూరం అయ్యారు. అదే ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపించింది అని అంటున్నారు. వారంతా కూడా కూటమి ప్రభుత్వానికి జై కొట్టడానికి మద్యం విషయంలో ప్రభుత్వ పాలసీ సరిగ్గా లేకపోవడమే ప్రధాన కారణం అయింది అని అంటున్నారు.మరో వైపు చూస్తే ఇసుక పాలసీ కూడా జగన్ ఏలుబడిలో బెడిసికొట్టింది అన్నది కఠినమైన విశ్లేషణగా ఉంది. ప్రజలకు ఇసుక సమస్యను దూరం చేస్తారని భావించారు. కానీ దానినే బిజినెస్ గా వైసీపీ మనుషులే మార్చుకునేలా పాలసీ ఉందని అంటున్నారు. ఇసుక విషయంలో బంగారం కంటే ఎక్కువగా చేసి కార్పోరేట్ బిజినెస్ గా మార్చేశారు అని విమర్శలు వచ్చినా పట్టించుకోలేదు.ఆఖరుకు భవన నిర్మాణ కార్మికులు సైతం పని దొరకక పస్తులు ఉండే పరిస్థితి జగన్ గద్దెనెక్కిన తొలి ఆరు నెలలలోనే జరిగింది. అయినా దాని మీద కనీసంగా ఆలోచించకుండా అలాగే ముందుకు పోయారు అని అంటున్నారు.మరో వైపు చూస్తే పేదరికం తో బాధపడే వారు అంతా తన జీవిత కాలం కల అయిన సొంతింటి ముచ్చటను నెరవేర్చుకోలేకపోయారు అన్నది నిజమైంది. ఇలా ఇసుక పాలసీ వల్ల పేదలు మధ్యతరగతి వర్గాలు చాలా పెద్ద ఎత్తున ఇబ్బందులను ఎదుర్కొన్నారు.మరో వైపు చూస్తే పోలవరం లాంటి ప్రాజెక్ట్ ఏపీ ప్రజలకు ఒక అద్భుతమైన కల. దానిని సాకారం చేస్తారని ఎవరైనా చూస్తారు. కానీ జగన్ ప్రభుత్వం మాత్రం ప్రాజెక్టుని కట్టకపోగా రివర్స్ టెండరింగ్ పేరుతో ముందుకు పోయింది. అలాగే అనేక సాగు నీటి ప్రాజెక్టులకే కాదు ఇతర కాంట్రాక్టుల విషయంలో రివర్స్ టెండరింగ్ అని చెప్పి ఉన్న కాంట్రాక్టర్లను మార్చేసుకుంటూ పోయారు.ఇలా రివర్స్ టెండరింగ్ ద్వారా ప్రాజెక్టుకు ధనం వేస్ట్ కాకుండా ఎంతో సేవ్ చేశమని చెప్పుకోవడం తప్ప ఆయా ప్రాజెక్టులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నది కూడా గత ప్రభుత్వం మీద ఘాటు విమర్శగా ఉంది. ఆఖరుకు ఎంతదాకా వ్యవహారం వెళ్ళింది అంటే ప్రాజెక్టుల మెయింటెయినెన్స్ కూడా నిధులు ఇవ్వని పరిస్థితి ఉంది. ఇక అయిదేళ్ళ పాలనలో ఒక్క ఎకరాకు నీరు లేకుండా చేశారు అని రైతులు గగ్గోలు పెట్టడం కూడా వైసీపీ ప్రభుత్వం పతనానికి కారణం అని అంటున్నారు.వీటికి తోడు జగన్ చెప్పుకునే సంక్షేమం కూడా సీరియస్ నెస్ లేకుండా పోయింది. అర్హులకు కాకుండా అనర్హులకు అలాగే అడగని వారికి సైతం ఓటు బ్యాంకు రాజకీయంతో పథకాలు అమలు చేసి నేరుగా బటన్ నొక్కి వారి ఇంటికే నగదును అందచేయడం వల్ల అంతా పుచ్చుకున్నారు. కానీ వారికి ఇదంతా అక్కర కంటే కూడా సర్కార్ ఇస్తోంది కదా తీసుకుందామన్న ధోరణి మాత్రమే కనిపించింది.దాంతోనే వారు పథకాలు తీసుకున్నారు. ఓట్ల దగ్గరకు వచ్చేసరికి తన నిర్ణయాన్ని చెప్పి వైసీపీని ఓడించారు అని అంటున్నారు. వాలంటీర్ల వ్యవస్థ పేరుతో కొత్త దాన్ని తెచ్చి స్విగ్గి మోడల్ లో పథకాలను ఇంటికి అందించడం కూడా అతి చేసింది అని అంటున్నారు. ప్రతీ వారూ తమ ఇంటికి వాలంటీర్ల సేవలు కోరుకోలేదనే అర్థం అవుతోంది. వృద్ధుల వరకూ పెన్షన్ ఇవ్వడం బాగానే ఉన్నా మిగిలిన వారికి మాత్రం వాలంటీర్లేంటి బాబూ మధ్యలో అని జనాలు అనుకునే నేపథ్యం ఉంది.ఇక ఏపీ కేబినెట్ లో ఆర్థిక మంత్రి అన్నది చాలా బరువైన పదవి. ఎంతో బాధ్యత కలిగిన పదవి. అలాంటి ఆర్థిక మంత్రిని ఢిల్లీలోనే ఉంచి నెల మొత్తం అప్పులు తెచ్చుకోవడానికి మాత్రమే వాడుకోవడం కూడా జనాలకు ఏ మాత్రం నచ్చలేదని అంటున్నారు. పైగా ఏపీ అంటే అప్పుల రాష్ట్రం అని అందరికీ తెలియ చేసే లాగానే ఇది ఉందని కూడా అంటున్నారు.ప్రభుత్వ ఉద్యోగులను వేధించడం అన్నది అత్యంత కీలకమైన కారణం అని అంటున్నారు. ప్రభుత్వంలో అంతర్భాగమై ఏకంగా మూడున్నర దశాబ్దాలకు పైగా బంధం కలిగిన వారి మీద కేసులు కూడా పెట్టడం, వారికి జీతాలు ఆలస్యం చేయడమే కాదు రిటైర్ అయ్యాక వచ్చే బెనిఫిట్స్ ని కూడా ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టడం వంటివి కూడా వైసీపీని పూర్తిగా అధికారం నుంచి దూరం చేశాయి.ఉద్యోగులు అడగకపోయినా రిటైర్మెంట్ వయసును 62 ఏళ్లకు పెంచడం తద్వారా నిరుద్యోగుల పొట్ట కొట్టడం వల్ల కూడా రెండిందాలా వైసీపీ వ్యతిరేకతను తెచ్చుకుందని అంటున్నారు. అలాగే టీచర్ పోస్టులను తీస్తామని మెగా డీఎస్సీ అని చెప్పి మోసం చేయడం, ఏటేటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి దాని ఊసే మర్చిపోవడం కూడా వైసీపీ నుదుట ఓటమిని రాశాయని అంటున్నారు. తన టార్గెట్ ఓటర్లు ఫలానా అని భావించి మిగిలిన ఓటర్లను సెక్షన్లను నిర్లక్ష్యం చేయడం ఆ టార్గెట్ ఓటర్లు కూడా ఏ విధంగా ఉన్నారు అన్న నాడిని పసిగట్టలేకపోవడం వల్ల సైతం వైసీపీ దారుణమైన పరాజయాన్ని మూటకట్టుకుందని అంటున్నారు.

## విద్యుదాఘాతంతో ఎద్దు మృతి.



**అడ్డగూడూరు: జూన్ 24 (వార్త ప్రభ )**ధర్మారం గ్రామానికి చెందిన కప్పల వెంకన్న కాడి ఎద్దు మేత మేసన్తూ వెళ్లి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వైర్ తగిలి విద్యుదాఘాతంతో కాడి ఎద్దు అక్కడిక్కడే మృతి చెందింది.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి మూగజీవి బలైందని రైతు వెంకన్న దంపతులు బోరున ఏడుస్తూ తెలిపారు.ఎద్దు విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని నష్టపోయిన రైతును ప్రభుత్వమే ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.మండలంలో వరుసగా ఆదివారం వెల్దేవి గ్రామంలో గేదే మృతి చెందాగా,సోమవారం ధర్మారం గ్రామంలో ఎద్దు వరుసగా విద్యుత్ ప్రమాదంతో పశువులు మృతి చెందడం బాధగా అనిపిస్తుందని నిరుపేద మధ్యతరగతి రైతులు నష్టపోవడం పట్ల మండల ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల,స్తంభాల వద్ద రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని ట్రాన్స్కో అధికారుల నిర్లక్ష్యానికి జంతు ప్రాణ నష్టం ఎక్కువగా వాటిల్లో అవకాశాలు ఉన్నాయని వెంటనే తగు చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు.

## 45వ డివిజన్ తోట కనకమ్మ వీధిలో ఇళ్ల మధ్య డ్రైనేజీ సిల్ట్ డంపుతో స్థానికులకు తీవ్ర దుర్గంధం

■ ప్రజల ఫిర్యాదులతో ఆ ప్రాంతాన్ని పరిశీలించిన కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య



**విజయవాడ పశ్చిమ జూన్ 23 : (వార్తా ప్రభ ప్రతినిధి )**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక 45 డివిజన్ తోట కనకమ్మ వీధిలో చివర ఉన్న ఖాళీ ప్రదేశంలో కార్పొరేషన్ ప్రైవేట్ కాంట్రాక్టర్ డ్రైనేజీ సిల్ట్ , బిల్డింగుల వ్యర్థాలు తీసుకువచ్చి గుట్టలు గుట్టలుగా వేయడంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్గంధ భరితంగా తయారైంది. తాము నివాసం ఉంటున్న ఇళ్ల వద్ద డ్రైనేజీ సిల్ట్ వాసన భరించలేకపోతున్నామని, దోమలు ఈగలతో సతమతమవుతున్నామని, పాములు తేళ్లు తదితర విషజీవులు సంచరిస్తున్నాయంటూ అక్కడి నివాసితులు స్థానిక 45 డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆదివారం ఆ ప్రాంతాన్ని .పరిశీలించిన కార్పొరేటర్ మాధురి లావణ్య అక్కడ ఉన్న డ్రైనేజీ సిల్ట్ ,వేస్ట్ మెటీరియల్ డంపింగ్ గుట్టలను చూసి అవాక్కయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తో స్థానికులు తమ బాధను మొరపెట్టుకున్నారు. రాత్రుళ్ళు చెత్త తీసుకొచ్చే ట్రాక్టర్ల ద్వారా ఈ ప్రాంతమంతా డ్రైనేజీ సిల్ట్ తదితర వ్యర్థాలను డంపు చేసేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కార్పొరేటర్ మాధురి లావణ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వివిధ ప్రాంతాల్లోని డ్రైనేజీల్లో సిల్ట్ తీసే కాంట్రాక్టర్లను నియమించి కార్పొరేటర్లకు తెలియకుండా ఖాళీ ప్రదేశాల్లో డ్రైనేజీ సిల్ట్ ,వ్యర్థాలను పడవేయడం సరైనది కాదని అన్నారు. ఇలా ఇళ్ల వద్ద ఉన్న ఖాళీ స్థలాల్లో డ్రైనేజీ సిల్ట్ ని డంప్ చేయడం వలన స్థానికులకు మలేరియా, డయోరియా వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే పాములు, తేళ్లు వంటి విషజీవులు తిరుగుతున్నాయని స్థానికులు భయాందోళన చెందుతున్నారని చెప్పారు. అలాగే కార్పొరేషన్కు తగినంతమంది శానిటరీ సిబ్బంది ఉన్నా కూడా డ్రైనేజీ సిల్ట్ పనులను కాంట్రాక్టర్లకు అప్పగించడం ద్వారా కోట్ల రూపాయలు వృధా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ డబ్బుతో కొంద ప్రాంతాల్లోని ప్రజలకు రోడ్లు మెట్లు, డ్రైన్లు వంటి సదుపాయాలను కల్పిస్తామని తాము పలుమార్లు చెప్పినా శానిటరీ ,టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారుల తీరు మారలేదని చెప్పారు. తోట కనకమ్మ వీధిలో స్థానికులు పడుతున్న ఇబ్బందులను తాను మున్సిపల్ కమిషనర్ దృష్టికి, అలాగే పశ్చిమ శాసనసభ్యులు వై . సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్తానని ఆమె చెప్పారు. స్థానిక నాయకులు మైలవరపు కృష్ణ మాట్లాడుతూ తోట కనకమ్మ వీధిలో డ్రైనేజీ సిల్ట్ వ్యర్థాలను వేయడం వలన స్థానిక ప్రజలు మలేరియా, డయేరియా వంటి వ్యాధులు వచ్చే పరిస్థితి ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. వెంటనే ఇటువంటి చర్యలను నిలుపుదల చేయాలని ఈ సందర్భంగా కార్పొరేషన్ అధికారులను కోరారు.

## భవానిపురం రైతు బజార్ లో పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆఫీస్ బృందం పర్యటన




**విజయవాడ పశ్చిమ జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భవానిపురం పోలీస్ కాలనీ నందు గల నారా చంద్రబాబు నాయుడు రైతు బజార్ ను స్థానిక వర్తకులు వినియోగదారులు, స్థానిక ప్రజలు కలిసి అనేక సమస్యలను పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయమునకు తెలియపరచడం పట్ల ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వారి వ్యక్తిగత కార్యాలయ సిబ్బంది శివరామ్ స్థానిక నాయకులు ముదిగొండ శివతో కలిసి రైతుబజార్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గత వైసిపి ప్రభుత్వంలో రైతు బజార్లో అనేక అవకతవకలు జరిగాయని స్థానిక బజార్ రైతు సిబ్బంది కూడా వారికి కొమ్ముకాశారని రైతులను వ్యాపారస్తులను అనేక ఇబ్బందులకు గురి చేశారని కంప్లైంట్స్ ఇచ్చిన వినియోగదారులను కూడా పట్టించుకోలేదని, మున్సిపల్ సిబ్బంది కూడా శుభ్రత విషయంలో ఆ జాగ్రత్తగా ఉన్నట్లు వారు గమనించారని అదేవిధంగా కరోనా టైంలో రైతు బజార్ ద్వారా జీవనోపాధిలేని వందలాది కుటుంబాలకు అండగా నిలబడి ఇతర జిల్లాల నుండి కూడా కూరగాయలను పండ్లను రవాణా చేసుకొని రైతులను ఆదుకోవడంలో ముదిగొండ శివ కీలక పాత్ర పోషించారని సంచార రైతు బజార్ ద్వారా పశ్చిమ నియోజకవర్గం వాసులకు కూరగాయలను,పండ్లను వారి ఇంటి వద్దకు చేర్చడంలో మరియు నష్టాల్లో ఉన్న ఆర్టీసీ బస్సులను అద్దెలు చెల్లించి ఉపయోగించడంలోనూ అనేక రకాలుగా సేవలను అందించిన స్థానిక టిడిపి నాయకులు ముదిగొండ శివ కీలక పాత్ర పోషించారని అప్పటి రైతు బజార్ సిబ్బంది కొనియాడడం జరిగిందివారు. కష్ట కాలంలో రైతులకు వారు చేసిన ఉపకారాన్ని ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది శివరామ్ దృష్టికి వారు పెట్టిన ఇబ్బందులను తెలియజేయడం జరిగింది.స్థానిక రైతు బజార్ వర్తకులు హమాలీ సిబ్బంది జీవనోపాధి పొందిన వారు కుటుంబాలు వారిని నేటికీ గుర్తు చేసుకుంటారని అటువంటివారిని రైతు బజార్ నుండి తొలగించడం పట్ల కూడా రైతుబజార్ వర్తకులు ఆవేదన తెలియపరచడం జరిగింది. రైతు బజార్ కు కూత వెటులో ఉన్న స్థానిక కార్పొరేటర్ పగిడిపాటి చైతన్య రెడ్డి గానీ అప్పటి పశ్చిమ ఎమ్మెల్యే వేల్లంపల్లి శ్రీనివాస్ గాని రైతు బజార్ కు నిత్యం సుమారు 1000 వినియోగదారులు వస్తూపోతూ ఉంటారని సుమారుగా 90 షాపులు ఉండగా కనీస వసతులు సమస్యలు పారిశుద్ధ్య సమస్య, పార్కింగ్, త్రాగునీరు, సమస్యలపై స్పందించక సచివాలయం కన్వీనర్లను ఉపయోగించి రైతుబజారును వారి అడ్డాగా నడుపుతున్నారని రైతు బజార్ నుండి వసూలు అవుతున్న అద్దె విషయంలో కూడా అనేక అవకతవకలు జరిగాయని వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. కొంతమంది రైతు బజార్ ప్రారంభం నుండి ఉంటున్న వ్యాపారులను దెబ్బతీస్తూ అనేక మానసిక ఒత్తుడ్లకు గురి చేయడం అనేకమంది వ్యాపారులపై హుకుం జారీ చేయడం బెదిరించడం గత వైసిపి పాలనలో రైతు బజార్ రైతులకు పూర్తి అన్యాయం జరిగినట్టుగా మరియు వారికిఅనుకూలంగా ఆఫీసు సిబ్బంది నడుచుకోవడని తీవ్రంగా ఖండించారు. నేటితో అటువంటి రాక్షస పాలన అంతమై రామరాజ్య పాలన ఏర్పడడం పట్ల రైతు బజార్ వర్తకులు ఆనందోత్సవంతో పూజలు నిర్వహించి రైతులకు మంచి రోజులు వచ్చినట్టుగా భావించి పండుగ జరుపుకోవడం గమనర్హం.ఈ పర్యటనలో సమస్యలను ఉద్దేశించి కార్యాలయ సిబ్బంది శివరామ్ సమస్యలపై వెంటనే స్పందించాలని ఒక వారం రోజుల్లో రైతు బజార్ సిబ్బంది వర్తకులకు వినియోగదారులకు ఉన్న ఇబ్బందులను తొలగించాలని సిబ్బందిని కోరడం జరిగింది. ఈ పర్యటనలో స్థానిక 42వ డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్ కార్యదర్శి పెద్ది సతీష్ మరియు రైతు బజార్ వర్తకులు కేసన రమేష్ గౌడ్, బోరుగొర్ల వెంకట్రావు యాదవ్, ముడమంచుఆవులయ్య, సేలం శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, సత్యనారాయణ, నరసింహారావు, కన్నారావు, రమణ, బ్రహ్మయ్య, రవి, వెంకటేశ్వర్లు, సురేష్ మరియు డివిజన్ నాయకులు దాసర రవి, కొల్లిపర శ్రీరామ్, రెహమాన్ భాయ్, సత్యనారాయణ, కందుల సుబ్రమణ్యం, గజపతి, పోతల శీను,జస్వంత్ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

■ ప్రజల నుంచి 69 అర్జీల స్వీకరణ ■ జిల్లా ఇన్ఛార్జ్ కలెక్టర్ పి.సంపత్ కుమార్



**విజయవాడ పశ్చిమ జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలకు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా ఇన్ఛార్జ్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా ఇన్ఛార్జ్ కలెక్టర్ సంపత్ కుమార్.. డీఆర్వో వి.శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, కేఆర్ఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.కిరణ్మయితో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్ఛార్జ్ కలెక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన దరఖాస్తులను అలసత్వం లేకుండా అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. ప్రజల వినతులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కారం చూపాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక తొలి కార్యక్రమంలో మొత్తం 69 అర్జీలు అందాయి. వీటిలో రెవెన్యూ-31, పోలీస్-9, ఎంఏయూడీ-7, ఏపీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్-5, విద్య-3, ఉపాధి-2, ఆరోగ్యం-2, వ్యవసాయం-1, సర్వే అండ్ సెటిల్మెంట్-1, డీఆర్డీఏ-1, ఎండోమెంట్స్-1, పంచాయతీరాజ్-1, సాంఘిక సంక్షేమం-1, ఐసీడీఎస్-1, గృహ నిర్మాణం-1 అర్జీ ఉన్నాయన్నారు.కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, డ్వామా పీడీ జె.సునీత, హౌసింగ్ పీడీ రజనీ కుమారి, డీఎస్వో జి.మోహన్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో "51" ఫిర్యాదులు.

**విజయవాడ పశ్చిమ జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది.ఈ నేపధ్యంలో సోమవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ పి. హెచ్.డి.రామకృష్ణ, "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం"(పి.జి.ఆర్.ఎస్) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 51 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ గారితోపాటు డి.సి.పి.లు కె.శ్రీనివాసరావు , అధిరాజ్ సింగ్ రాణా, క్రైమ్ ఏ.సి.పి. శ్రీమతి స్రవంతి రాయ్, మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.



## కలిమిశ్రీకి అందే మల్లికార్జునరావు - శ్రీమతి ఆదిలక్ష్మి స్మారక సాంస్కృతిక సేవా పురస్కారం ప్రదానం



**విజయవాడ జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చీరాల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ హాలులో సహజ సాహితి సాహిత్య సాంస్కృతిక సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నిర్వహించిన సాహిత్య కార్యక్రమంలో విజయవాడకు చెందిన నవమల్లెతీగ మాసపత్రిక సంపాదకుడు కలిమిశ్రీ దంపతులకు అందే మల్లికార్జునరావు – శ్రీమతి ఆదిలక్ష్మి స్మారక సాంస్కృతిక సేవా పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు బండ్ల తారకేష్, వడలి రాధాకృష్ణ, చిత్రాడి కిషోర్కుమార్, మంత్రి కృష్ణమోహన్, చీరాల పురప్రముఖులు అందె మురళీ వరప్రసాద్, కట్టారాజ్ వినయ్ కుమార్, సింహాద్రి యలమందారెడ్డి, బూసం ఉమా మహేశ్వరరావు, లేళ్ళ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఆవరణలో తొలి అడుగులు వేస్తున్న ఎమ్ పి కేశినేని శివనాధ్ (చిన్ని) శుభాకాంక్షలు

■ విజయవాడ పార్లమెంట్ తెదేపా వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలంకి



**విజయవాడ పశ్చిమ జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాజకీయ రంగ ప్రవేశం తోనే రికార్డు స్థాయిలో అత్యంత మెజార్టీ తో ఘన విజయం సాధించి సొంత అన్నపైనే తిరుగుబాటు బావుటా ఎగరేసి విజయవాడ ఎమ్ పి పార్లమెంట్ ఆవరణలో తొలి అడుగు వేస్తున్న కేశినేని శివనాధ్ (చిన్ని) కి రాజు సోలంకి సోమవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ పార్లమెంట్ స్థానం నుండి మొట్టమొదటిసారిగా పార్లమెంట్ లోకి అడుగుపెట్టి మధ్యాహ్నం 12 గంటల కు విజయవాడ పార్లమెంట్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయనున్న మా నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కేశినేని శివనాథ్ (చిన్ని) కి మా హార్థిక శుభాకాంక్షలు అంటూ విజయవాడ పార్లమెంట్ తెలుగు వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలంకి తన ప్రకటనలో పేర్కొన్నారు.

## శీ కనకదుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ వారి ప్రధాన కార్యదర్శి ఎమ్ హరి జవహర్ లాల్



**విజయవాడ పశ్చిమ జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి పై సోమవారం శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు కుటుంబసభ్యులతో కలసి విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ వారి కార్యదర్శి ఎం.హరి జవహర్ లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అమ్మవారి ఆలయ ఉప కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ అమ్మవారి దర్శనం చేయించారు.అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ ఉప కార్యనిర్వహణాధికారి శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

## బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో రాష్ట్ర చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా దంపతులు



**విజయవాడ పశ్చిమ జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై సోమవారం రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముకేశ్ కుమార్ మీనా దంపతులు శ్రీ అమ్మవారి ఆలయమునకు వచ్చారు. వీరికి ఆలయ ఉప కార్యనిర్వాహనాధికారి గోగినేని లీలా కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేద ఆశీర్వచనము చేయగా ఆలయ ఉప కార్యనిర్వాహనాధికారి వారు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదములు, చిత్రపటం అందజేశారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్ వాడీ పిలుస్తోంది వేడుకలు



**విజయవాడ పశ్చిమ జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనికొత్తపేట 48,51 వ డివిజన్ పరిధిలోని 5సం నిండిన పిల్లలకు అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమమునకు ఐ సి డి ఎస్ సూపర్వైజర్ జి.ప్రశాంతి పాల్గొని తల్లులను ఉద్దేశించి అంగన్వాడీ కేంద్రంలో ప్రీ - స్కూల్ కార్యక్రమము గురించి,పోషకాహారం గురించి తల్లులకు వివరించడం జరిగింది.అంగన్వాడీ కేంద్రం లో ఐదేళ్లు నిండి పూర్వ ప్రాథమిక విద్య పూర్తయిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించి వారికి పట్టాలను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు బి.రామలక్ష్మి, జి.వేణు,పి.వరలక్ష్మి, కె.వెంకట లక్ష్మీ,యస్.లావణ్య, కె.లక్ష్మి,కె.దేవి, జె.దుర్గాంబ,పి.తులసి,బి .లీలారాణి,బి. నారాయణమ్మ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు పరిష్కార మార్గం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం

## ప్రజా ఫిర్యాదులను త్వరగా పరిష్కరించండి నగర కమిషనర్ అధికారులకు ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండర్ కంట్రోల్ రూమ్ నందు నగర ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం ( ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక), నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, వివిధ శాఖాధిపతుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్వప్నిల్ మాట్లాడుతూ ప్రజలకు సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు ఇదొక మంచి అవకాశం అని ప్రతి సోమవారం ప్రధాన కార్యాలయం మరియు జోనల్ కార్యాలయాల్లో తమ ఫిర్యాదులను తీసుకువచ్చి సత్వరమే పరిష్కరించుకోవాల్సిందిగా కమిషనర్ ప్రజలను కోరారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 8 ఫిర్యాదులు అందగా. అందులో రెండు ఇంజనీరింగ్ విభాగం, ఒకటి ప్రజారోగ్యం, నాలుగు టౌన్ ప్లానింగ్, ఒకటి యు సి డి విభాగాలకు చెందిన ఫిర్యాదులు అధికారులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్వప్నిల్ తోపాటు అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ కేవీ సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఏం ప్రభాకర్ రావు, చీఫ్ సిటీ ప్లానర్ జీవి జీ ఎస్ వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 1- ఏ ఎస్ ఎన్ ప్రసాద్, జాయింట్ డైరెక్టర్ అమృత్ లతా, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ బి సోమశేఖర్ రెడ్డి, డెబిట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ రామ్మోహన్ రావు, ఎకౌంట్స్ ఆఫీసర్ నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు

# చిట్టినగర్ లోని శ్రీవారిని దర్శించుకున్న డి సి పి హరికృష్ణ



**విజయవాడ పశ్చిమ జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిట్టినగర్ లో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి త్రయోదశ బ్రహ్మోత్సవాలు సందర్భంగా నగర డి సి పి హరికృష్ణ సోమవారం శ్రీవారిని దర్శించుకున్నారు. త్రయోదశి బ్రహ్మోత్సవాలు నాలుగోవ రోజున ఉదయము స్వామివారికి నిత్య హెూమము, బలిహారణ, మహాశాంతి హెూమము అనంతరము స్వామివారికి శ్రీపుష్పయాగము కార్యకమములు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా లా %డ% ఆర్డర్ డి.సి.పి హరికృష్ణ పాల్గొన్నారు. హరికృష్ణ కి ఆలయ మర్యాదలతో దేవస్థానము కమిటీ సభ్యులు ఆహ్వానం పలికి పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించడము జరిగింది. అలాగే సాయంత్రము స్వామివారిని గరుడవాహణము పై నగరోత్సవము జరిగింది. ఈ నగరిత్సవములో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (న్యాయవాది), ఉపాధ్యక్షులు మరుపిళ్ల సత్యనారాయణ, బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి పొట్నూరి రాజా, కార్యవర్గ సభ్యులు మజ్జి శ్రీనివాసరావు, పోతిన బేసి కంటేటేశ్వరుడు, శ్రీమతి తమ్మిన సూర్యకుమారి, ఈది ఎల్లారాజారావు, మజ్జి ఈశ్వరరావు, కామందుల నరసింహారావు, పోతిన వెంకట ధర్మారావు, పిళ్లా విజయకుమార్, బేవర సాయి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుందుర్పి గ్రామానికి ఎస్. బి. ఐ బ్యాంక్ ను ఏర్పాటు చేయండి



**కళ్యాణదుర్గంజూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి )**కుందుర్పి మండల కేంద్రంలో నూతన (ఎస్. బి. ఐ) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను ఏర్పాటు చేయాలని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబుకు సోమవారం కుందుర్పి గ్రామ కెనరా బ్యాంక్ ఖాతాదారులు సంతకాలు చేసిన వినతి పత్రాన్ని అందజేశారు. కుందుర్పి గ్రామ ఉపాధ్యాయుడు బీసీ తిమ్మప్ప, ఖాతాదారులు మాట్లాడుతూ ఈ విషయాన్ని అనంతపురం ఎంపి అంబిక లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

# గనులు, ఎక్సైజ్ శాఖలు పూర్తి స్థాయిలో ప్రక్షాళన- మంత్రి కొల్లు రవీంద్ర!!!

**మచిలీపట్నం జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం సోమవారం గత ఐదేళ్ల కాలంలో పూర్తి స్థాయిలో భ్రష్టుపట్టిపోయిన గనులు, ఎక్సైజ్ శాఖలను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన ఖనిజ సంపద వనరులను ప్రజా శ్రేయస్సు కోసం సద్వినియోగం చేస్తామన్నారు. సోమవారం ఉదయం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం మూడో బ్లాక్ మొదటి అంతస్తులో ఆయనకు కేటాయించిన ఛాంబరులో వేదపండితుల మంత్రోత్సారణల మధ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే 2022 వ సంవత్సరం నుంచి పెండింగ్ లో ఉన్న ఓఎన్జీసి పెట్రోలియం మైనింగ్ లీజు పునరుద్ధరణ ఫైల్ పై తొలి సంతకం చేశారు. పెట్రోలియం, నేచురల్ గ్యాస్ నిబంధనలు 1959 ప్రకారం కొన్ని షరతులకు లోబడి 2040 సంవత్సరం వరకూ ఈ లైసెన్స్ పునరుద్ధరణ చేయడం జరుగుతుంది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కూటమి ద్వారా రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలన అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో నూతన ఎక్సైజ్ విధానాన్ని రూపకల్పన చేసి, మద్యం లావాదేవీలు, డిస్టిలరీల నుంచి మద్యం పంపిణీ తదితర కార్యక్రమాలను అత్యంత పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ ఇసుక రవాణాను నియంత్రించి, ప్రజావసరాల కనుగుణంగా ఇసుకను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అత్యంత కీలకమైన గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖలు



తమకు కేటాయించడం ఒక గురుతర బాధ్యతగా భావిస్తూ, సమర్ధవంతంగా పని చేసి, వాటి ద్వారా రాష్ట్ర ఖజానాకు పెద్ద ఎత్తున ఆదాయం చేకూర్చడానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన తెలిపారు. తమకు ఇటు వంటి కీలకమైన శాఖలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మచిలీపట్నం నియోజకవర్గ ప్రజానీకానికి, రాష్ట్ర ప్రజలకు శిరసాభివందనాలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొల్లు రవీంద్ర ను రాష్ట్ర గృహ నిర్మాణ %డ% సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు గనుల శాఖ కార్యదర్శి డా. ఎన్. యువరాజ్, డైరక్టర్ మైన్స్ ప్రవీణ్ కుమార్, ఎక్సైజ్



కమిషనర్ వివేక్ యాదవ్, డైరెక్టర్ చేతన్ ఇతర అధికారులు, ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు.

# పునః ప్రారంభమైన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం!!!



**మచిలీపట్నం జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మార్చ్ నెలలో ఎన్నికల నియమావళి అమలు కావటంతో కొన్ని రోజులు తాత్కాలికంగా స్పందన కార్యక్రమాన్ని రద్దు చేశారు. నూతన ప్రభుత్వం పదవి బాధ్యత చేపట్టిన స్పందన పేరు మార్చి జూన్ 24న పునః ప్రారంభించిన మీకోసం. ప్రజా సమస్యల పట్ల అత్యధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి జడ్పీ సీఈవో ఆనంద్ కుమార్, కె. ఆర్.ఆర్. సి. ఎస్.డి.సి శ్రీదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చంద్ర లీల, ఎస్సి సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబులతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం- నిర్వహించి వివిధ ఈ కార్యక్రమానికి గైరు హాజరైన అధికారులకు హెచ్చరిక నోటీసులు జారీ చేయాలని అధికారులకు సూచించారు ఎవరికైనా ఇతర ప్రభుత్వ శాఖల నుండి ఏమైనా సమాచారం కావాలన్నా పథకాల అమలులో ఏమైనా సహకారం కావాలన్నా ఈ వేదిక ద్వారా సంబంధిత శాఖలను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లేందుకు జిల్లా అధికారులందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ, డి ఈ ఓ తహేరా సుల్తానా, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సర్వే భూ రికార్డుల ఏడి మనిషా త్రిపాఠి, ఐ సి డి ఎస్ పి డి సువర్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.



# తుమ్మల పాలెంలో గోడ సరిహద్దు వివాదం



**ఇబ్రహీంపట్నం జూన్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):** -సొంత సరి హద్దులోనే పాతాము ప్రహరీ గోడ నిర్మాణం చేపడితే కావాలనే ఈ గోడ నిర్మాణాన్ని యాదాల శ్రీనివాసరావు వివాదం చేస్తున్నారని తుమ్మల పాలెంలో ఉన్నటువంటి ఎలక్ట్రికల్ బైక్ షోరూం స్థల యజమాని రాజేశ్వరి భర్త గుంటుపల్లి నాగేశ్వరరావు స్పష్టం చేశారు.2003 వ సంవత్సరంలో ఈ స్థలాన్ని నా భార్య రాజేశ్వరి పేరు తో కొనుగోలు చేశామని తెలిపారు.గత ఏడాది ఈ స్థలం లో షోరూం నిర్మాణం చేసి అద్దెకు ఇచ్చామని అన్నారు.ప్రస్తుతం ఆ సరిహద్దుల్లో గోడ నిర్మాణం చేపట్టామని అన్నారు.ఈ ఏడాది జనవరి నెల లో యాదాల శ్రీనివాసరావు మా గోడను అక్రమం గా కూల్చేశారని,ఇబ్రహీంపట్నం పోలీసులు స్టేషన్ లో ఫిర్యాదు చేసినా కూడా అతని పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు.మా స్థలానికి ఆనుకొని ఉన్న ఉప్పల సత్యనారాయణ రెడ్డి అనే అతను 2018వ సంవత్సరంలో అరవై ఏడు సెంట్ల స్థలం కొనుగోలు చేశారని వెల్లడించారు.ఆయన కొనుగోలు చేసే సమయం లో సరి హద్దులు కొలిపించు కొని తీసుకున్నారని అన్నారు.కానీ ఇప్పుడు ఆయన స్థలాన్ని మాజీ మంత్రి జోగి బామ్మర్ది యాదాల శ్రీనివాసరావు లీజుకు తీసుకున్నారు.మా స్థలాన్ని కూడా యాదాల శ్రీనివాసరావు లీజుకు ఇవ్వాలని కోరారు.కానీ నేను లీజుకు ఇవ్వను అనడంతో కావాలనే మా స్థలంపై కోర్టు లో కేసు వేశారని అన్నారు.మేము కూడా కోర్టు ద్వారా ఇంజెక్షన్ ఆర్డర్ తీసుకుని నిర్మాణం చేపడితే యాదాల శ్రీనివాసరావు, స్థల యజమాని ఉప్పల సత్యనారాయణ రెడ్డి అడ్డుకొనే ప్రయత్నం చేశారని అన్నారు. మేము రెవెన్యూ అధికారులను సంప్రదించి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.ఈ స్థల వివాదానికి కావాలనే రాజకీయ రంగు పులుము తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వివాదానికి ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు లేవని అన్నారు.మా స్థలం లో నిర్మాణం చేసుకొనేందుకు సహకరించాలని గుంటుపల్లి నాగేశ్వరరావు రెవెన్యూ అధికారులను, పోలీసులు వారికి విజ్ఞప్తి చేశారు.

# 2014 లో ఇచ్చిన హామీలను తెదేపా అమలు చేయకపోయినా "కాపు" కాయడంతో గెలిచిన కూటమి ప్రభుత్వం

- తిరుగులేని మెజార్టీతో గద్దెనెక్కిన ఎన్డీయే కూటమి ఐనా కాపులకు న్యాయం చెయ్యాలి
- ఎమ్ ఆద్మీ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ కందుల పరమేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాపులకు బీసీ రెసర్వేషన్ ఇస్తానని వాగ్దానం చేసి 2014 లో అధికారం లోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం, ఆ హామీని నిలబెట్టుకోలేదు. కాపులు రోడ్డెక్కిపోరాడినా ఫలితం దక్కలేదు. నేడు ఎన్డీయే కూటమిని "కాపు"కాసి ఎన్డీయే గద్దెనెక్కిన సందర్భంగా ఐనా కాపు లకు న్యాయం చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ కందుల పరమేశ్వరరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇక 2018 లో, మోడీ అగ్రవర్ణ పేదలకు విద్యా, ఉద్యోగ ప్రవేశాలలో, "ఈడబ్ల్యుఎస్" కేటగిరి కింద 10% రెజర్వేషన్ కల్పించడం జరిగింది. ఆ రెజర్వేషన్ లో ఏపీ లోని కాపులకు 5% కేటాయిస్తూ, నాటి ఏ పి అసెంబ్లీలో తీర్మానం ఐతే జరిగింది. కానీ 2019లో వచ్చిన వైసీపీ ప్రభుత్వం, తాను పెద్దమొత్తంలో జరిపిన గ్రామ /వార్డు సచివాలయ ఉద్యోగాల భర్తీ లో ఆ ఈ డబ్ల్యు ఎస్ రెజర్వేషన్ ను అమలు చేయక పోవడంతో, అగ్రకుల పేదలలో అగ్రభాగం ఐన కాపు యువతకు, లభించాల్సిన న్యాయమైన లబ్ది లభించలేదని కందుల ఆవేదన వ్యక్తంచేశారు.ఇంక టీడీపీ వారేమో, తాము కాపులకు 5% రెజర్వేషన్ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారు. జీ ఓ నెంబర్ చెప్పమంటే మాత్రం సమాధానం ఉండదు. ఏ పి లో కూటమి ప్రభుత్వం ఘనవిజయానికి ప్రధాన కారణం, పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు, కాపుల ఓట్లు గంప గుత్తగా కూటమికి పడటమే అంటే ఏమాత్రం అతిశయోక్తి లేదు. కానీ కాపుల ఓట్ల భాగస్వామ్యంతో గెలిచిన కూటమి ప్రభుత్వం, రెసర్వేషన్ పరంగా కాపులకు జరిగిన అన్యాయాన్ని సరిచేయడంలో శ్రద్ధ చూపుతుందా? అంటే ప్రశ్నర్థకమే.. రేపు రాబోయే మెగా డి ఎస్ సి నోటిఫికేషన్ నాటికి, ఈ డబ్ల్యు ఎస్ రెజర్వేషన్ లో కాపులకు 5% కేటాయింపుని, చట్టభద్దం చేయాలి. "కాపులు ఓటు వేయట్లేదు, మీరు నన్ను గెలిపించట్లేదు "అన్న పవన్ కళ్యాణ్ గారూ, మీ పిలుపుని అనుసరించి,ఏపీ రాజకీయ చరిత్రలో కాపులు కనీ, వినీ ఎరుగని స్థాయిలో ఏకమై, కూటమికి చారిత్రాత్మక విజయం చేకూర్చారు. కనుక కాపులకు జరిగిన అన్యాయాన్ని, సరిదిద్దవలసిన కనీసపు బాధ్యత కూటమి ప్రభుత్వం పై ఉన్నది. ఎందుకంటే నేటి ఈ కూటమి ప్రభుత్వంలో అగ్ర స్థానంలో ఉన్న టీడీపీ, 2014 లో కాపులకిచ్చిన బీసీ రెసర్వేషన్ హామీని నెరవేర్చలేదు కనుక.అంటూఆమ్ ఆద్మీ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ కందుల పరమేశ్వరరావు ఎన్డీయే కూటమితో గద్దెనెక్కిన తెదేపా ప్రభుత్వం గురుతర బాధ్యతను గుర్తు చేశారు.

# సోమన్నకు "తెలుగు బంధువు" బిరుదు ప్రదానం రవీంద్ర భారతిలో



**విజయవాడ, జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాళ్ ప్రాథమికోన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త ,బాలబంధు గద్వాల సోమన్నను ప్రతిష్టాత్మక "తెలుగు బంధువు" బిరుదు వరించింది. బాలసాహిత్యవేత్త సోమన్నను వారి విశేష తెలుగు సాహితీ కృషి గాను,అనతి కాలంలో 52 పుస్తకాలు వ్రాసి ముద్రించినందుకుగాను తెలుగు కవితా వైభవం( తెలుగు అభివృద్ధి సమితి )మరియు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో,"తెలుగు కవితా వైభవం-దశాబ్ది ఉత్సవాలు" సందర్భంగా అధ్యక్షులు శ్రీ మేక రవీంద్ర , హైదరాబాద్ వారిచే ,పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ చేతుల మీద ఈ అవార్డు రవీంద్ర భారతిలోఅందుకున్నారు. అనంతరం కవి గద్వాల సోమన్నను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి డా.టి.గౌరి శంకర్ గారు, గౌరవ అతిథి డా.నాళేశ్వరం శంకరం ,డా.దాసోజు పద్మావతి,విశ్రాంత రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సి.పి.రెడ్డి, ఘంటారావం గంటా మనోహర్ రెడ్డి , కవులు,ఉపాధ్యాయులు కళాకారులు,సాహితీమిత్రులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. "తెలుగు బంధువు" అవార్డు గ్రహీత సోమన్నను తోటి ఉపాధ్యాయులు, గ్రామస్థులు,శ్రేయోభిలాషులు మరియు విద్యార్థులు అభినందించారు.

# ఐదేళ్ళ పసి పాపపై అత్యాచారం కేసులో ముద్దాయికి 10 సంవత్సరాలు కఠినకారాగారా శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం.

**విజయవాడ పశ్చిమ జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నున్న పోలీస్ స్టేషన్ పరిదిలో నివాసం ఉంటున్న ఓ మహిళ తన భర్తతో గొడవపడి పిల్లలను తీసుకుని పుట్టినిల్లు అయిన ఇబ్రహింపట్నం వెళ్ళినట్లు కొద్ది రోజులకు ఫిర్యాది భర్త వచ్చి ఇంటికి రమ్మని అడుగగా వెళ్లనట్లు ఈ క్రమంలో పెద్దపాప తండ్రితో కలిసి వెళ్ళినట్లు, రెండు రోజులకు ఫిర్యాది భర్త కుటుంబ సభ్యులు వచ్చి ఇంటికి తీసుకు వెళ్ళినట్లు మరుసటి రోజు పాప(5) కు స్కూల్ కి పంపడానికి స్నానం చేయించు సమయంలో చూడగా పాప ప్రైవేట్ పార్ట్ ఇన్ఫెక్షన్ వచ్చినట్లు కనిపించడంతో వెంటనే ప్రభుత్వాసుపత్రికి తీసుకు వెళ్ళినట్లు అక్కడ డాక్టర్ పరీక్షించి పాపను ఎవరో పాడు చేసినారు అని చెప్పినట్లు, సదరు విషయంపై బాలికను అడుగగా డాబాపై దుర్గారావు అన్నయ ఏదో చేసాడు అని చెప్పినట్లు సదరు ఘటనపై ఏప్రిల్ 6 2019 తేదిన నున్న పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చెయ్యగా సదరు ఫిర్యాదుపై పోలీస్ వారు పొక్సో యాక్ట్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించారు. అప్పటి నున్న ఇన్స్పెక్టర్ ప్రభాకర్ సదరు కేసు దర్యాప్తు చేసి నిందితుడైన విజయవాడ వాంబే కాలనికి చెందిన కుంచాల దుర్గారావు ఎలియాస్ తమ్మిశెట్టి దుర్గారావు, ఎలియాస్ దుర్గా (20) ఆగస్టు.2020 తేదిన అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు. దర్యాప్తు అనంతరం చార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగింది. విచారణ అనంతరం నిందితుడు కుంచాల దుర్గారావు పై నేరం ఋజువైనందున సోమవారం విజయవాడ పొక్సో కోర్టు ఇన్ చార్జ్ జడ్జి తిరుమల వెంకటేశ్వర్లు నిందితుడుకి 10 సంవత్సరాలు కఠినకారాగారా జైలు శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ గుజ్జుల నాగి రెడ్డి , సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్, అప్పటి నున్న ఇన్స్పెక్టర్ ప్రభాకర్ మరియు సిబ్బంది పర్యవేక్షణలో 10 మంది సాక్షులను విచారించడం జరిగింది.

# వైసిపి, టిడిపి వర్గాల మధ్య ఘర్షణ



**సింగనమల జూన్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి )** బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు గ్రామంలో టిడిపి, వైసిపి వర్గీయుల మధ్య సోమవారం ఘర్షణ చోటు చేసుకుంది. వైసిపికి చెందిన ఆదిలక్ష్మి, లక్ష్మీనారాయణ రెడ్డి లపై టిడిపి కి చెందిన బద్రి మరికొంతమంది వ్యక్తులు వేట కొడవలితో దాడి చేశారని వారు ఫిర్యాదు చేశారు. ఈ దాడిలో ఆదిలక్ష్మికి తలకి తీవ్ర గాయాలయ్యాయి. ఆదిలక్ష్మిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈసంఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

## సంక్షేమ సంఘాలే కాలనీల అభివృద్ధికి వారధులు -ఎమ్మెల్యే కె.పి.వివేకానంద



**కుత్బుల్లాపూర్ జూన్ 24 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో భాగ్య లక్ష్మి కాలనీ సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి, కాలని వాసులు సోమవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని తన నివాసం వద్ద కార్యాలయంలో కలిసిన సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియచేసి శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యులందరు ఐకమత్యంగా ఉంటూ కాలని అభివృద్ధికి కృషి చేయాలని, ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.రాములు యాదవ్, బుచ్చి రెడ్డి, నరేందర్ రెడ్డి, నాగి రెడ్డి, గంగాధర్, బాలాచారి, మహేష్, రఘు, రాజు, రంగా రావు, కుంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ కాలువ పనులు పునరుద్ధరణ




**అనుమసముద్రంపేట జూన్ 24 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్ పేటలో డ్రైనేజ్ కాలువ పనులను సోమవారం పునరుద్ధరించారు గత ఎనిమిది నెలల క్రితం రోడ్డు ఆక్రమణలు తొలగించి డ్రైనేజ్ కాలువ పనులను కాంట్రాక్టర్ చే చేపట్టారు అయితే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అప్పటినుంచి కాలువ పనులను కాంట్రాక్టర్ నిలిపివేశారు ఈ మేరకు పనులు ఎక్కడెక్కడ ఆగిపోవడంతో మురికి నీరు రోడ్లపైకి రావడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు ఈ మేరకు ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ షేక్ జిలాని భాష ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆర్డబ్ల్యూఎస్ డీఈ వెంకటేశ్వర్లు ఏ ఈ గ్రామ కార్యదర్శి పరిశీలించారు ఈ మేరకు పనులను వెంటనే ప్రారంభించి మురికి నీటిని రోడ్లపైకి వెళ్లకుండా చర్యలు చేపట్టారు గ్రామంలో డ్రైనేజ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పేటలో నేను బడికి పోతా కార్యక్రమం నిర్వహణ





**అనుమసముద్రంపేట జూన్ 24 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్ పేట లో నేను బడికి పోతా కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ నుంచి వచ్చే నెల 12వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖఅధికారులు తెలిపారు ఈ సందర్భంగా ఏఎస్పేట జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులతో కలసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్ వద్ద మానవహారం గా ఏర్పాటు చేశారు. అనంతరం ఎంఈఓ లు ఎం జ్యోతి డి సాయి ప్రసాద్ హెచ్ఎం ఎం వి ఎస్ ఎస్ శ్రీధర్ మాట్లాడుతూ 6 నుంచి 14 సంవత్సరాలు వయసుగల బాలబాలికలందరూ పాఠశాలల్లో చదువుకోవాలని తెలిపారు. బడి ఈడు పిల్లలందరినీ గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఈ మేరకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నేను బడికి పోతా కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. పిల్లలు ఉండాల్సింది పనిలో కాదని బడిలో చదువుకోవాలని తెలిపారు. జిల్లా మండల గ్రామ హాబిటేషన్ స్థాయి కమిటీల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జ్యోతి ద్వితీయ ఎంఈఓ డి సాయి ప్రసాద్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయలక్ష్మి సిఆర్ఎంటి ఎండి రఫీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఎంపీపీ జ్యోత్స్నకు సత్కారం



**ఇబ్రహీంపట్నం, జూన్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి):–** ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్నను మండల అధికారులు, ప్రజాప్రతినిధులు సోమవారం ఘనంగా సత్కరించారు. ఢిల్లీలోని నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో ఈ నెల 20, 21 తేదీల్లో జరిగిన శిక్షణ తరగతులకు హాజరైన ఎంపీపీ దిగ్విజయంగా ముగించుకుని ఆదివారం ఇబ్రహీంపట్నం చేరుకున్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ జ్యోత్స్న ను దుశ్శాలువాలు, పుష్పగుచ్చాలతో సత్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, ఎంపీడీవో ఉమాదేవి, ఈవోపీఆర్ అండ్ ఆర్డీ మనోజ్, ఎంఈవో పుష్పలత, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నల్ల బంగారం నేలలో విద్యా బంగారం కృష్ణవేణి వికాస్ కళాశాల!!

■ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం డైరెక్టర్, లెక్చరర్ల కృషి ■ ఫలితాలు ఏవైనా ప్రభంజనం కృష్ణవేణి కళాశాలదే ■ నాగండ్ల జమున రవికుమార్, కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ అండ్ డైరెక్టర్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)**నల్ల బంగారం నేలలో విద్యా బంగారం కృష్ణవేణి వికాస్ కళాశాల అని గత పది సంవత్సరాలుగా నిరూపించుకుంటున్నారు. సోమవారం విడుదలైన ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా కళాశాలలో డైరెక్టర్ అండ్ చైర్మన్ నాగండ్ల జమున రవికుమార్, ప్రిన్సిపాల్ వెంకన్న, లెక్చరర్లు.... విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరం ఓ యశ్వంత్ 466, ఏ పల్లవి 462, బి నవనీత్ 461, బైపిసి ప్రథమ సంవత్సరం ఎం దీక్షిత్ గౌడ్ 413, ముస్కాన్ 404, సిఇసి ప్రథమ సంవత్సరం ఆర్ అక్షయ 465 మార్కులు సాధించి విజయకేతనాన్ని ఎగురవేశారు. గ్రూపు ఏదైనా ఫలితాలు ఏదైనా కృష్ణవేణి వికాస్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో ముందు వరుసలో పారిశ్రామిక ప్రాంతంలో నిలుస్తారని సంతోషం వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని రెట్టింపు ఉత్సాహంతో నిలబట్టే ఏకైక కళాశాలగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో రికార్డులతో ఎవరెస్టు శిఖరం అంత ఎత్తులో ఉత్తమ మార్కుల కీర్తి పతాకం ఎగురుతున్నదని పలువురు హర్షించారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

■ ఇచ్చిన మాట కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం ■ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ■ సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



**కూకట్ పల్లి, జూన్ 24 (వార్తాప్రభ):** అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని మేనిఫెస్టోలో పెట్టిన నేపథ్యంలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల క్రితం మంత్రివర్గ ఏర్పాటుచేసిన సమావేశంలో ఏకగ్రీవంగా రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని తీర్మానం చేశారు. దీనికి హర్షం వ్యక్తం చేస్తూ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్ పల్లి రైతు బజార్ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు, కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు పక్షపాతి అన్నారు. ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి రూ.2 లక్షల రుణమాఫీ చేయించడం ఇది చరిత్రలో సురిస్థిరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తూ వారికి ఇబ్బందులు తలెత్తినా ఆదుకునే ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అయినప్పటికీ కేసిఆర్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై టిఆర్ఎస్ నేతలు తరచూ విమర్శలు చేస్తూ ప్రజలకు దూరమవుతున్నారని, ఇక ఆ పార్టీ దుకాణం బంద్ అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అసలైన నిరుపేదల కోసం పనిచేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేసే కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజలు ఉన్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్,గాలి బాలాజీ, అరవింద్ రెడ్డి,అప్పారావు,బాకీ,శివ చౌదరి, సంజీవ,రాజేందర్, రజిత,రేష్మ, జోజమ్మ,బండి సుధ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి




**గోనెగండ్ల. జూన్ 24. (వార్తాప్రభ ప్రతినిధి)** : జర్నలిస్టుల పిల్లలకు వారు చదివే ఆయా ప్రాంత ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో వసూలు చేస్తున్న ఫీజుల్లో 60 శాతం రాయితీ కల్పించాలని ఏపీయూడబ్ల్యూజే నాయకులు కోరారు. ఇందులో భాగంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర జిల్లా కమిటీ ఆదేశానుసారం సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని మండల విద్యాశాఖ అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులు తమ వృత్తిలో భాగంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ సమస్యలపై పోరాటం సాగిస్తున్నారని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టులపై ప్రభుత్వానికి సానుకూల దృక్పథం ఉండాలని అన్నారు. ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల విషయంలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించడం సమంజసమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో విలేకరులు అక్బర్ వలి,అహ్మద్ హుస్సేన్, ఈశ్వర్, షఫీ, గౌస్, బాబు నాయుడు, శేఖర్, నరేష్, కాశీం, మన్సూర్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

■ పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ జూన్ 24(వార్తా ప్రభ)**స్థానిక పట్టణ కేంద్రంలో ఉన్న స్మశాన వాటికలో అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొర్రూరు పట్టణ కేంద్రంలో లైన్స్ క్లబ్ సేవలను ప్రశంసించారు., స్మశాన వాటికలో గదుల నిర్మాణ పనులకు, లైన్స్ క్లబ్ తరపున సహకారాలు అందించడం, అభినందనీయమన్నారు. అదేవిధంగా సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా తత్వాన్ని అలవర్చుకొని, ముందుకు సాగాలని సూచించారు. గతంలో నిర్మించిన స్మశాన వాటికలో, పెండింగ్లో ఉన్న పనులను, కొనసాగించుటకు పనులు ప్రారంభించాలన్నారు. , స్మశాన వాటిక అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆమె తెలిపారు. స్మశాన వాటికలో నిర్మించవలసిన గదుల నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పట్టణ కేంద్రంలోని వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్న లైన్స్ క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని లైన్స్ క్లబ్ ప్రతినిధులను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి వాడు కౌన్సిలర్లు భూసాని రాము, గజానంద్ మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ ఏ ఈ రంజిత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్ లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, డాక్టర్ కుందూరి రాజేందర్ రెడ్డి జిల్లా గవర్నర్ తమ్మెర లక్ష్మీనరసింహారావు, విశ్వేశ్వరరావు, లైన్స్ క్లబ్ అధ్యక్షులు గంజి విజయ్ పాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమండ్ల తిరుపతిరెడ్డి , గంజి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుభాని కుమార్తె నిశ్చితార్థ వేడుకలో టిడిపి నాయకులు



**చేజర్ల జూన్ 24 (వార్తాప్రభ)** గ్రామంలో తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ సుభాని వారి కుమార్తె నిశ్చితార్థ కార్యక్రమంలో చేజర్ల మండల టీడీపీ అధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల సొసైటీ అధ్యక్షులు బూదళ్ల వీరారాఘవ రెడ్డి మండల తెలుగు యువత నాయకులు రావి కృష్ణారెడ్డి మరియు మండల ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ సిరాజుద్దీన్ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆశీర్వదించారు.

## ఆత్మీయ నేత జగదీశ్వర్ గౌడ్ కు కాంగ్రెస్ నాయకుల జన్మదిన శుభాకాంక్షలు




**శేరిలింగంపల్లి,జూన్ 24 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీ.కృష్ణ తో కలసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ కి పూల బొకే ఇచ్చి, శాలువాతో సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలను కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రాజకీయ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆకాంక్షించారు.

## కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభించిన డిప్యూటీ మేయర్, స్థానిక కార్పొరేటర్



**నిజాంపేట్ జూన్ 24 (వార్తాప్రభ)** : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ లో రూ.50 లక్షల వ్యయంతో నూతనంగా ప్రారంభిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులను సోమవా రం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ పనులను నాణ్యతతో, త్వరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజు నాథ్,191ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శోభారాణి , జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి మునిసిపల్ ఇంజినర్ అరుణ్, కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డి, సూపర్వైజర్ సురేష్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగదీశ్వర్ గౌడ్ జన్మదిన వేడుకలు.

■ జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు దత్తులూరి అశోక్.



**కూకట్ పల్లి,జూన్24 (వార్తాప్రభ):**శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ జన్మదిన వేడుకలు నల్లగల్ల లోని వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం దినబంధు కాలనీ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి పుష్పగుచ్చం అందజేసి శాలువతో సన్మానించి సీనియర్ కాంగ్రెస్ నాయకులు దత్తులూరి అశోక్ జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ అందుబాటు అభివృద్ధి అనే నినాదాన్ని బాటగా చేసుకొని నమ్మిన ప్రజలకు న్యాయం చేసే ప్రజానేత విలక్షణమైన నాయకుడు జగదీశ్వర్ గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరశురాం,ఆవుల రాజు,విష్ణు,మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగదీశ్వర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, జూన్ 24 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీష్ గౌడ్ జన్మదిన వేడుకలు నల్లగండ్ల లోని వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ మరియు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు జగదీశ్వర్ గౌడ్ కు పండ్ల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, మున్ముందు మరెన్నో ఉన్నతపదవులను పొందాలని అకాంక్షించారు.



# అవనిగడ్డ శాసన సభ్యులు 'మండలి' ని సత్కరించిన తెలుగు భాషా వికాస సమితి



**గుడివాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** స్థానిక శాసన సభ్యులు, సీనియర్ రాజకీయ వేత్త మండలి బుద్ధప్రసాద్ ను ఆదివారం అవనిగడ్డ –గాంధీక్షేత్రంలో ఆయన ఇంటి వద్ద తెలుగు భాషా వికాస సమితి రాష్ట్ర సమన్వయకర్త డిఆర్‌బి ప్రసాద్, ఉపాధ్యాయుడు మోకా మాధవరావు లు దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా డిఆర్‌బి మాట్లాడుతూ బుద్ధప్రసాద్ తన తండ్రి గాంధేయవాది ప్రపంచ తెలుగు మహాసభలను దిగ్విజయంగా నిర్వహించిన కీర్తిశేషులు మండలి వెంకట కృష్ణారావు తనయునిగా ఆయన వారసత్వాన్ని కొనసాగించడం అభినందనీయం అన్నారు. ఎక్కడో కొన్ని చోట్ల తండ్రి కొడుకులకు ఇటువంటి భావ సారూప్యత ఉండడం అరుదైన విషయం అన్నారు. శాసన సభ్యులు బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గత రెండున్నర దశాబ్దాలుగా తెలుగు భాషకు నిర్విరామంగా సేవలనందించడంతో పాటు సొంత నిధులను ఖర్చు చేస్తున్న డిఆర్‌బి అభినందనీయుడు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు తెలుగు భాషాభివృద్ధికి మరింత సేవలు అందించేందుకు స్పష్టమైన కార్యాచరణతో ఉన్నారని తెలిపారు.

## విద్యార్థినీ విద్యార్థులకు గొడుగుల పంపిణీ కార్యక్రమం



**గుడివాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకులు శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పులిపాక రామ మోహన రావు సహకారంతో గుడివాడ ఓల్డ్ టౌన్ 2 మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో చిన్నారి విద్యార్థినిలకు వర్షాకాలంలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు గొడుగులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా టిడిపి సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నాయకులు లింగం ప్రసాద్ విచ్చేసి.. గొడుగుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరపతయ్య, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, శ్రీకృష్ణ ఎంటర్ప్రైజెస్ ప్రొప్రైటర్ పల్లపోతు వెంకట నాగబాబు, దేవస్థానం మాజీ సభ్యులు కంతేటి హరిబాబు, జాజుల తాతారావు, స్కూల్ హెచ్ఎం నాగమణి, స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఖో-ఖో పోటీలలో.. గుడివాడ విద్యార్థులకు బంగారు పతకాలు




**గుడివాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** ఈ నెల 20, 21 తేదీలలో గుంటూరు జిల్లాలో అండర్ 17వ బాలబాలికల సౌత్‌జోన్ జాతీయస్థాయి ఖో–ఖో ఛాంపియన్ షిప్ పోటీలలో ఎస్‌పిఎస్ విద్యార్థులు బంగారు పతకాలు సాధించడం అభినందనీయమని పాఠశాల హెచ్.ఎం. రాణి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్‌పిఎస్ పాఠశాలలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులు మడక ప్రసాద్‌ను ఉప విద్యాశాఖ అధికారిణి పద్మరాణి, జిల్లా కామన్ బోర్డు కార్యదర్శి ఎస్.కె. జాన్‌సాహెబ్, విద్యాకమిటీ చైర్మన్ గుడివాడ సుమిత్రకుమార్, కృష్ణా జిల్లా ఖో–ఖో అసోసియేషన్ కార్యదర్శి ఎం.సత్యప్రసాద్, ఖో–ఖో అసోసియేషన్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులు ప్రత్యేకంగా అభినందించారు.

# జనసేన నాయకుడు పులపా మహేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ..

**గుడివాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** శాసన సభ్యుడుగా 53 వేల ఓట్లతో అఖండ విజయం సాధించిన వెనిగండ్ల రాము మరియు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టిన సందర్భంగా జనసేన నాయకుడు పులపా మహేష్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని అమ్మవారి ఆలయం వద్ద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన నాయకులు కందుల రవి విచ్చేసి విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించారు. అనంతరం రవి మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన నేతలకు సేవ చేయడమే తప్ప కుట్రలు చేయటం భూకబ్జాలు చేయడం చేతకాలని కావాలనే కొంతమంది తెలుగుదేశం జనసేన నేతలు దాడులు చేస్తున్నారంటూ మీడియా ముందు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పులప మహేష్ వెనిగండ్ల రాము ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు



చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట టిడిపి జనసేన కార్యకర్తలు బూత్ కన్వీనర్లు పాల్గొనడం జరిగింది.

## రామ్మూర్తి జీవితం.. పఠనీయం ! - వర్ధంతి సభలో విశ్వబ్రాహ్మణ నేతలు



**గుడివాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** "విశ్వబ్రాహ్మణ జాతిపిత"గా కీర్తి నందుకున్న పండిట్, రావు బహద్దూర్ గాణాల రామ్మూర్తి జీవితం ప్రతి విశ్వబ్రాహ్మణుడి కి పఠనీయం, ఆదర్శనీయమని విశ్వకర్మ బ్రాహ్మణ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు చింతలూరి సత్యనారాయణ పేర్కొన్నారు. పూర్వ మద్రాస్ శాసనమండలి సభ్యులు గాణాల రామ్మూర్తి 88 వ వర్ధంతి సభను ఆదివారం రాత్రి పట్టణ విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం వీర బ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానం లో ఏర్పాటు చేయగా ఆయన ప్రధాన ప్రసంగం చేశారు. ఆర్థిక పరంగా దీన స్థితిలో వుండి అగ్ర వర్ణాలుగా ఎన్నో అవస్థలు పడుతున్న విశ్వబ్రాహ్మణ జాతిని వెనుకబడిన తరగతుల వారిగా గుర్తించేలా అప్పటి ప్రభుత్వంతో పోరాడి, వారికి విద్యా ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు సాధించారని కొనియాడారు. సంఘ అధ్యక్షుడు వసుధ బసవేశ్వర రావు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ జాతికి ఎనలేని గుర్తింపు గౌరవాలను తెచ్చిన రామమూర్తి జీవితాన్ని ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయాలన్నారు.. సంఘ నేతలు యలమర్తి కోటేశ్వర రావు, అమృతలూరి పిచ్చేశ్వర రావు, రాజారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. తొలుత రామ్మూర్తి చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. విశ్వబ్రాహ్మణ విద్యార్థుల ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

## బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జేమ్స్ సంతాప సభ

**గుడివాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** స్థానిక భాస్కర్ థియేటర్ వెనుక రోడ్ లో గల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ నందు కార్యదర్శి మానుపాటి జయబాబు (జేమ్స్) సంతాప సభను నిర్వహించడం జరిగింది. ఈ సంతాప సభకు బిల్డింగ్ వర్కర్సు



యూనియన్ అధ్యక్షులు రాజులపాటి బాబిప్రసాద్ (బాబ్జి) అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లో సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి గోపాలరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.సి.పి రెడ్డి, పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు, జిల్లా పట్టణ కార్యదర్శి కొండ మరియు బిల్డింగు వర్కర్సు నాయకులు మండలి సత్యనారాయణ, గౌరవాధ్యక్షులు పొలగాని కృష్ణయ్య (కోశాధికారి) ఓలేటి సీతారాములు (అధ్యక్షులు), గరికిపాటి నాగ మల్లేశ్వరరావు (బైరవ) (అదనపు కార్యదర్శి) బొకెట్టి మురళీ (కోశాధికారి), దుర్గారావు (మెకానిక్ యూనియన్) అప్పలచారి (అధ్యక్షులు), జాంపండు (గౌరవాధ్యక్షులు), కరంటు యూనియన్ డాల్ఫిన్ (అధ్యక్షులు), ఇటుకరాయి యూనియన్ వసంతవాడ పెద దుర్గారావు (అధ్యక్షులు), బోర్లు యూనియన్ కృష్ణ (అధ్యక్షుడు), రాడ్ బెండింగ్ యూనియన్ శ్యామ్ (కార్యదర్శి) రాడ్ బెండింగ్ యూనియన్ లక్ష్మణ మరియు బిల్డింగ్ వర్కర్సు అందరూ పాల్గొని ఈ సంతాప సభ నిర్వహించటం జరిగింది.

సోమవారం వేద పండితుల ఆశీర్వచనాలతో సచివాలయంలో 3వ బ్లాక్ లో పదవి బాధ్యతలు చేపట్టిన ఆంధ్రప్రదేశ్ గనులు, జియాలజీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ను రాష్ట్ర గృహ నిర్మాణ & సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు గనుల శాఖ కార్యదర్శి డా॥ ఎన్ యువరాజ్, డైరెక్టర్స్ మైన్స్ ప్రవీణ్‌కుమార్, ఎక్సైజ్ కమిషనర్ వివేక్ యాదవ్, డైరెక్టర్ చేతన్ ఇతర అధికారులు, ఉద్యోగులు మరియు టీడీపీ నాయకులు రామిధేని వేణుబాబు లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలియజేసారు.
–గుడివాడ,జూన్ 24 (వార్తాప్రభ) :





# Sree Co-operative Urban Bank Ltd.

**No.C-911, Jawahar Street, KAKINADA - 533 001, Ph: 2367272, 2384040**
**The Third Schedule Under Section 29 of Banking Regulation Act, 1949**

**Form A Form of Balance Sheet**

**Balance sheet of SREE CO-OPERATIVE URBAN BANK LTD. (No. C 911)**

**Balance Sheet as at 31st March, 2024**

| Sl. No. | Capital and Liabilities | Schedule | As on 31-03-2024 (current year) Rs. Ps. | As on 31-03-2023 (previous year) Rs. Ps. |
|---|---|---|---|---|
| 1. | Capital (shares) | 1 | 11495800.00 | 11178800.00 |
| 2. | Reserves and surplus | 2 | 25532133.21 | 21942212.66 |
| 3. | Deposits | 3 | 219666077.50 | 212151050.76 |
| 4. | Borrowings | 4 | 0.00 | 0.00 |
| 5. | Other liabilities and provisions | 5 | 2621895.00 | 3872806.00 |
| | | **Total** | **259315905.71** | **249144869.42** |
| | **Assets** | | | |
| 6. | Cash and Balance with Reserve Bank of India | 6 | 12291382.00 | 9945541.00 |
| 7. | Balances with Banks and money at call and short notice | 7 | 11348634.22 | 19411397.93 |
| 8. | Investments | 8 | 77229309.00 | 60613701.00 |
| 9. | Advances | 9 | 155652044.28 | 156992502.28 |
| 10. | Fixed Assets | 10 | 588039.21 | 678988.21 |
| 11. | Other Assets | 11 | 2206497.00 | 1502739.00 |
| | | **Total** | **259315905.71** | **249144869.42** |
| | Contingent liabilities | 12 | 0.00 | 0.00 |

**Form B**

**PROFIT AND LOSS ACCOUNT FOR THE YEAR ENDED 31-03-2024**

| Sl. No. | | Schedule No. | As on 31-03-2024 (current year) Rs. Ps. | As on 31-03-2023 (previous year) Rs. Ps. |
|---|---|---|---|---|
| I. | Income | | | |
| | Interest earned | 13 | 26903293.00 | 26520613.33 |
| | Other Income | 14 | 642526.59 | 897561.61 |
| | | **Total** | **27545819.59** | **27418174.94** |
| II. | **Expenditure** | | | |
| | Interest expenses | 15 | 16146769.00 | 15762517.00 |
| | Operating expenses | 16 | 5685422.04 | 5823085.00 |
| . | Provisions and contingencies | | | |
| | | **Total** | **21832191.04** | **21585602.00** |
| III. | **Profit/Loss** | | | |
| | Net Profit/Loss(-) for the year | | 5713628.55 | 5832572.94 |
| | Profit/Loss(-) brought forward | | | |
| | | **Total** | **5713628.55** | **5832572.94** |
| IV. | **Appropriations** | | | |
| | Transfer to statutory reserves | | | |
| | Transfer to other reserves | | | |
| | Transfer to Government / proposed dividend/income Tax | | 1708007.00 | 1779912.00 |
| | **Balance carried over to balance sheet** | **Total** | **4005621.55** | **4052660.94** |
| | | **Total** | **5713628.55** | **5832572.94** |

**AUDITOR'S REPORT**

To the members of sree cooperative urban bank limited,Kakinada.

1. We have audited the attached balance sheet of sree cooperative urban bank ltd,As on 31-03-2024 and profit and loss account annexed there to for the year ended on that date.This financial statements are the responsibility of management.Our responsibility is to express our opinion on the financial statements based on our audit.
2. We conducted our audit in accordance with the auditing standards generally accepted in india.Those standards require that we plan and perform the audit to obtain reasonable assurance about whether the financial statements are free of material mis-statement.An audit includes Examining on a test basis,evidence supporting the amounts and disclosures in the financial statements.An audit also includes assessing the accounts principles used and significant estimates made by the management, as well as evaluating the overall financial statement presentation.We believe that our audit provides a reasonable basis for our opinion.
3. The balance and profit&loss account have been drawn up in form- A&B respective of the Third schedule(applicable to co-operative banks) to the banking Regulating Act,1949.
4. Subject to the limitation of audit mentioned in Para 1 and 2 above and also subject to the notes on accounts reffered to in annexure on the accounts.

We report that :

1. We have obtained all the information and explanation which to the best of our knowledge and belief were necessary for the purpose of our audit.
2. In our opinion proper books of accounts have been kept by the bank so far as appears from the examination of those books.
3. The Balance sheet and Profit & Loss Account dealt with by this report are in agreement with the books of account maintained by the bank.
4. In our opinion and to the best of our information and according to the explanations given to us,the said accounts read with the siginificant Accounting Policies and notes forming part of accounts give all the information as required by the Co-operative societies acts,1964 and rules made there under,in the manner so required and give true and fair view in conformity with the accounting principles generally accepted in india (a) in the case of Balance Sheet, of the state of affairs of the bank as a 31-3-2024 and (b) in the case of Profit & Loss Account, of the Profit for the year ended on that date.
5. The Bank continued to be classified in Audit as Grade 'A' Bank for the year 2023-2024.

Notes on accounts forming part of the Balance Sheet and Profit & Loss Account for the year ended 31-3-2024

Significant. Accounting Policies:

1. The financial Statements are prepared under historical cost convention and in accordance with the generally accepted accounting principles.
2. Fixed assets are accounted for on historical cost basis and depreciation is provided on WDV method as per the rates specified under the Income Tax Rules, 1962.
3. Advance are classified as performing and non-performing assets and provisions are made in accordance with the prudential norms prescribed by RBI.

For **M.V.R. & Associates**
Chartered Accountants,Kakinada.
(Sd/-) Nulu Suresh, C.A. Partner

Sd/-**Ch. S. S. R. K. Chowdary**
Chairman

Sd/- **N.V. Ramana**
Vice Chairman

Sd/ **Y.L. Chowdary**
Chief Executive Officer

Sd/- **Suresh Kumar Sharma**
Director

Ch. S.S.Prasad - Director
M. Jaya Sankar - Director
Janaki Ram Prasad. Ch - Director
Vinod Kumar Agarwal - Director
P. Veeranna Chowdary - Director
Smt. G.B.M. Tayaru - Director
B.V. Anjaneyulu - Director
Ch. Srihari Chowdary - Director
M. Ambikeshava Rao - Director
T. Towdamma - Director
Smt.Y.LeelaKanya Kumari - Director
Smt.D.Usha Annapurna - Director

**PROFIT MAKING DIVIDEND PAYING 'A' CLASS BANK**


# స్కాలర్‌షిప్‌కు దరఖాస్తులు ఆహ్వానం

**గుడివాడ,జూన్ 24 (వార్తాప్రభ) :** పట్టణ విశ్వ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెంది ఇటీవల 10వ తరగతి పాసైన 2022-23, 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు నిబంధనలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌ను అందజేస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు వసుధ బసవేశ్వరరావు, రవి సుధాకర బాబులు తెలిపారు. ఈ నెల 25వ తేదీ లోగా దరఖాస్తులను అందజేయాలన్నారు. వివరములకు సెల్ నెం. 949083 2787ను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188